నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 25 జులై 2024 | పేజీలు 8





## భూమి సమస్యలపైనే అత్యధిక అర్జీలు

### తెదేపా కేంద్ర కార్యాలయానికి క్యూకట్టిన వైసీపీ బాధితులు

### వినతులు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

4 లో...



## జాతీయ రహదారితో జిల్లాకు ఎంతో ప్రయోజనం

- ఎన్‌హెచ్ ఏ-167ఏ నిర్మాణ పనులు పరిశీలన
- 47 కిలోమీటర్ల రహదారి ప్రణాళిక, మ్యాప్‌లపై ఆరా
- 82.70 హెక్టార్ల భూసేకరణ పూర్తయ్యేలా చర్యలు
- బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి

4 లో...

# ఇచ్చిన మాటకు కట్టుబడే నల్లచట్టం రద్దు

సూర్యప్రతినిధి, ఒంగోలు

వ్యవస్థలను అడ్డం పెట్టుకొని గత ప్రభుత్వం పెద్దలే పాత్రధారులు సూత్రధారులై ఇసుక అక్రమ వ్యాపారానికి తెరలేపారని, అక్రమార్కులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో వైసీపీ బడా నేతలు అధికారులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుకను ఆదాయం వనరుగా మార్చుకొని వ్యక్తిగతంగా ప్రభుత్వంలోని పెద్దలు అక్రమార్జనకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వం సాగించిన అరాచకం, దౌర్జన్యాలపై అనేక



సందర్భాలలో ప్రజా పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వం వాటన్నిటిని ఏమాత్రం లెక్కచేయకుండా నిర్లజ్జగా కేవలం డబ్బుల కోసం జేపీ వెంచర్స్‌ని అడ్డంపెట్టుకొని అక్రమ సంపాదనకు పాల్పడిందన్నారు. మైనింగ్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డిని ఒకబొమ్మలాగా వాడుకొని అనేక కుట్రలకు పాల్పడటం దారుణం అన్నారు. పర్యావరణం అనుమతులు సక్రమంగా లేవని, గ్రీన్ ట్రిబ్యునల్ రకరకాలుగా ఆక్షేపణలకు వ్యక్తం చేసిందన్నారు. ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీ కూడా కట్టలేదన్నారు. కాకి లెక్కలు దొంగ లెక్కలు చూపి హౌసింగ్ స్కీములో బకాయిలను రియంబర్స్మెంట్ చేయమని చెప్పి రకరకాలుగా వెసులుబాటు కల్పించుకున్నారని పేర్కొన్నారు. జీఎస్టీ కట్టిన డబ్బులు కూడా రాయల్టీ లో మినహాయింపు చేయాలని చెప్పి సొంత నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గడ్డి పడిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన ఇసుక వ్యాపారానికి లెక్క పత్రం లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో

మిగతా 3లో

- చట్టం రద్దుతో ఊపిరిపీల్చుకున్న రాష్ట్ర ప్రజలు
- నల్లచట్టాలు చేసిన వైకాపాను అందుకే తరిమికొట్టిన ప్రజలు
- ప్రజల ఆస్తులు కొల్లగొట్టేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- జెపి వెంచర్ ముసుగులో ఇసుక అక్రమ వ్యాపారం
- అక్రమాలపై విచారణకు ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్

## అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దు

### ఢిల్లీలో వాణిజ్య శాఖా మంత్రిని కోరిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దు చేయాలని ఢిల్లీలో వాణిజ్య శాఖామంత్రిని బుధవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. పార్లమెంటు భవనంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకులు, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుతో బీ.జె.పి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరితో కలసి అదనపు పొగాకుపై పెనాల్టీ రద్దు గురించి మంత్రితో మాట్లాడారు. ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా వాతావరణ పరిస్థితులు బాగా అనుకూలించడంతో పొగాకు పంట ఉత్పత్తి అధికంగా జరిగినదని, గతంలో కూడా కేంద్రం పొగాకుపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేసిందని, ఈ ఏడాది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు రైతులు అదనంగా పండించిన పొగాకు పంటపై పెనాల్టీని పూర్తిగా తీసివేసి కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. దానిపై కేంద్రమంత్రి వెంటనే స్పందించి పెనాల్టీ రద్దు విషయమై అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలియజేశారు.



8 లో...

## అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందాలి

## నేరాలను నియంత్రించాలి: ఎస్పీ దామోదర్




8 లో...



4 లో...

## సిసి కెమెరాల ఆవశ్యకతను ప్రజలు తెలుసుకోవాలి: ఎస్పీ

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: డెంగీ, మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు రాకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారులు కావ్య, సంధ్య అన్నారు. బుధవారం కొల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో వారు మాట్లాడుతూ, రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు జ్వరం ఉంటే వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలన్నారు. వాంతులు, జ్వరం, కడుపు నొప్పి, విరోచనాలు, తలనొప్పి, కీళ్ల నొప్పులు ఉంటే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.

## ఎం ఎస్ ఎం ఈ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ వైస్ చైర్మన్ గా మైనేని



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: సూక్ష్మ చిన్న మధ్య తరహా(ఎం ఎస్ ఎం ఈ) పరిశ్రమల ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా వేమూరు నియోజ కవర్గం లోని పెనుమర్రు గ్రామానికి చెందిన మైనేని సత్యనారాయణ నియమితులైనట్లు బుధవారం ఉత్తర్వులు అందాయి.ఈ మేరకు కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ ప్రదీప్ మిశ్రా ఆదేశాలపై సెంట్రల్ ఆఫీస్ ఇన్చార్జి సునీల్ వర్మ సత్యనారాయణకు నియామక పత్రాలను పంపారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆ జాతికా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్ర మలకు ప్రోత్సాహకాలు ఇస్తూ బడ్జెట్లో ప్రత్యేకంగా నిధు లు కేటాయించారన్నారు.తద్వారా మహిళలు, నిరుద్యో గులు యువతకు అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందించి వారి ఆర్థిక సోదరులకు సహకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఈ విధానం ద్వారా ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని సత్యనారాయణ పేర్కొన్నారు.

## లోకేష్ ఆధ్వర్యంలో రెడ్ బుక్ పాలన

**- వరికూటి అశోక్ బాబు**





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శివారు అద్దేపల్లి గ్రామంలోని వైయస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహ దహనకాండ దృశ్యాలు దేశ రాజధాని ఢిల్లీ వరకు చేరిందని వేమూరు నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు అన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వైసీపీ కార్యకర్తలపై దాడులు ఎక్కువయ్యాయని రాష్ట్రంలో ఎక్కడ చూసినా దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ధ్వం సం చేస్తున్నారని అశోక్ బాబు అన్నారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే.ఢిల్లీలో బుధవారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ వరికూటి అశోక్ బాబు పలువురు కార్యకర్తలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా విజయవంతంగా ముగిసిన అనంతరం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశంలో అద్దేప ల్లి గ్రామంలో ఇటీవల జరిగిన వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా దహన కాండ దృశ్యాలను స్క్రీన్ పై చూపించగా, ఆదృశ్యాలు పలువురి మనసులను కలచివేశాయని అశోక్ బాబు అన్నారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫల మైందని స్వయాన హెూం మంత్రినే రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు దారుణాలే ఉంటాయని చెప్పడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులన్నారు.నారా లోకేష్ రెడ్ బుక్ పేరుతో దాడులను ప్రేరేపిస్తున్నారని ఆయన కను సన్ననలోనే రాష్ట్రంలో పలువురు దాడులకు దిగుతు న్నారన్నారు. ఏపీలో జరుగుతున్న మారణకాండలకు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ధర్నాకు మద్దతుగా ఇండియా కూటమిలో ఉన్న సమాజ్ వాదీ పార్టీ శివసేన(యూబీటీ), తృణమూల్ కాంగ్రెస్, ఐయూఎంఎల్,ఎఐఎడిఎంకే ఎంపీ లు వైసీపీ శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించటం జగన్ చేపట్టిన ధర్నా ఫలించిందని అశోక్ బాబు అన్నారు.

# గ్రామ ప్రజల ఇబ్బందులు తీరేది ఎప్పుడు !







నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కొద్దిపాటి వర్షం వచ్చినా రోడ్ అంతా నీటమునిగి వెళ్లే దార లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామంలోనే టిడిపి, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్ ఆరోపిస్తున్నారు. ఆయన వెంట టిడిపి జనసేన నాయకులు యార్లగడ్డ గోపి ఎల్లారయ్యా పడమటి రామకృష్ణ పేరయ్య మునేశ్వరరావు ఉన్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బోర్ర వారి పాలెం పంచాయితీ అచ్యుతాపురం గ్రామంలో నిజాంపట్నం, నుండి రేపల్లెకు వెళ్లే రహదారి రోడ్డుకి విరువైపులా సుమారు 400 మంది కుటుంబాలు వారు జీవిస్తున్నా రు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఆ గ్రామము పొడ వున ఉన్న తార్ రోడ్డు బాగా దెబ్బతిని గుంతలు పడి పోయి గ్రామస్తులకు మరియు దారిని వెళ్లే పాదచా రులు మరియు వాహన లకు బాగా ఇబ్బందులు కలగడంతో 2014 అప్పటి టిడిపి ప్రభుత్వం లో రేపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు అనగానిసత్యప్రసాద్ చొరవతో ఆ గ్రామం వరకు సిమెంట్ రోడ్డు సేన్షన్ చేయించి వేయించారు. అయితే అధికారుల నిర్లక్ష్య ము లేక అవగాహన లోపము కానీ ఆ సీసీ రోడ్డును గ్రామానికి పల్లముగా వేసేసరికి వర్షపు నీరంతా అక్కడికి చేరుకుని గ్రామస్తులను పాదచారులను వాహ నాలకు ఇబ్బందిగా మారింది. అప్పటినుండి వైసీపీ ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ ఆ గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పని జరగలేదని గ్రామస్తులు, మరియు సర్పంచ్ కేశన ముత్యాలమ్మ సోమయ్యలు ఆరోపిస్తున్నారు. అయితే ఆ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువ లేకపోవడంతో నీరు వెళ్లే మార్గము లేదని నీరు మళ్లించాలంటేరైతుల పొలాలలోకి వెళ్ళవలసి వస్తుంది దానికి రైతులు అంగీకరించటం లేదని సర్పంచ్ తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్ళామని ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడింది అని రెండు నెలల్లో ఆ సమస్య తీరుస్తారని ఆయన హామీ ఇచ్చినట్లు వారి తెలిపారు.

# విశ్వ కవి సామ్రాట్ గుర్రం జాషువా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాజు మరణించే ఒక తార రాలిపోయే సుకవి మరణించే నొక తార గగనమెక్కె రాజు జీవించు రాతి విగ్రహములందు సుకవి జీవించు ప్రజల నాల్కల యందు అని కవి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన కవి చక్రవర్తి గుర్రం జాషువా అని రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు .సాహితీ భారతీ ఆధ్వర్యంలో జూలై 24 వ తేదీన బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో గుర్రం జాషువా 53వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. గుర్రం జాషువా పాదాలకు గండ పెండేరం తొడిగి చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి గారు తన జన్మ ధన్యమైనదన్నారని వర్మ తెలిపారు. ప్రజా కవి డాక్టర్ శ్రీనివాసులు శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్రం జాషువా ఒక మతానికి ఒక దేశానికి ఒక వర్గానికి కట్టుబడక సకల విశ్వానికి సంబంధించిన విషయాలను తాను కవితా వస్తువుగా స్వీకరించి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. మాల్యాద్రి రావు మాట్లాడుతూ గుర్రం జాషువా కవితా విశారద, కవి కోకిల, కవి దిగ్గజ, మధుర శ్రీనాథ వంటి బిరుదులతో సత్కరింపబడ్డారని తెలియజేశారు. ఆదం షఫీ మాట్లాడుతూ గుర్రం జాషువా కావ్యాలే కాక రుక్మిణీ కళ్యాణం,ధ్రువ విజయం, దావీదు చరిత్ర, చిదానంద ప్రభావం, వంటి ఏడు నాటకాలు రచించారన్నారు. ఈ సభలో ఏం జాకబ్, పువ్వాడ వెంకటేశ్వర్లు, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, తదితరులు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## వెలగపూడి సేవలు అమూల్యం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం మొట్టమొదటి మున్సిపల్ చైర్ పర్సన్ వెలగపూడి సుబ్బారావు137 వ జయంతి కార్యక్రమం బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రకళా పార్కులో ఘనంగా జరిగింది. మున్సిపల్ కమిషనర్ వి నిర్మల కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వెలగపూడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బాపట్ల కు పట్టణ శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యులు వెలగపూడి సుబ్బారావు అని చెప్పారు. పట్టణ ప్రథమ మున్సిపల్ చైర్మన్ గా ఆయన బాపట్ల కు విశేష సేవలందించారు. విద్యుత్ దీపాలు, రోడ్లు వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు ఆయన కృషి చేశారని. నీతి,నిజాయితీ, దాతృత్వాలకు ఆయన మారుపేరు అని పట్టణంలో బాలికల విద్యాలయం, అర్బన్ బ్యాంక్, రోటరీ క్లబ్ వంటి పలు సంస్థల స్థాపనకు ఆయన మూలపురుషుడు అని చెప్పారు. న్యాయవాదిగా ఆయన నిబద్ధత, సేవా దృక్పథం అనన్య సామాన్యమైనవి. అటువంటి వారి నుండి నేటితరం స్ఫూర్తి పొందాల్సి ఉంది అని.పట్టణం నడిబొడ్డున అరెకరం స్థలం బాలికల పాఠశాలకు దానం చేసిన ఆయన త్యాగం మరపురానిది అని తెలిపారు. సుబ్బారావు విగ్రహాన్ని సముచి త స్థానం లో నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ వెలగపూడి సుబ్బారావు బాపట్ల చరిత్ర తెలుపుతూ చంద్ర కళా పార్కుల్లో జయ స్థూపాన్ని నెలకొల్పరని చెప్పారు. దానిని ఫోరం పునరుద్ధరించిందని వివరించారు. కార్యక్రమం లో ఏవీవీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యడ్ల.సత్యవతి, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర రావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, 18 వ వార్డు నాయకుడు చేజెర్ల సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జే ఎం క్రియేషన్స్ లఘు చిత్రానికి తృతీయ బహుమతి



బాపట్ల మేజర్‌న్యూస్: కళాప్రపూర్ణ దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి ఫిల్మ్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన షార్ట్ ఫిల్మ్ పోటీల్లో బాపట్లకు చెందిన జె.యమ్.క్రియేషన్స్ విముక్తి లఘు చిత్రం తృతీయ బహుమతి గెలుపొందిందని డైరెక్టర్ వి.యస్.యస్.ప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో రూ.10,000, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని డైరెక్టర్, చిత్ర సభ్యులు అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆధునిక పోకడలని దృష్టిలో పెట్టుకుని చిత్రీకరించిన విము క్తి షార్ట్ ఫిల్మ్ నేటి సమాజాన్ని చైతన్య పరిచే విధంగా ఉందని ముఖ్య అతిథి ప్రముఖ కవి నందిని సిధారెడ్డి అన్నారు. ఈ చిత్రానికి సంగీతం ఆక్సి, కెమెరా సురేష్, అజయ్, ఎడిటింగ్ కె. సతీష్, నటీనటులు యమ్.యల్.వి.ప్రసాద్, రావు రంగారావు, శివశంకర్, రామాంజి, ఇమ్మడిశెట్టి సురేష్, నాగతేజ, బ్రహ్మేశ్వరి, సుబ్బులమ్మ, రాజి, పల్లవి. ఈ సందర్భంగా బాపట్ల పుర ప్రముఖులు తదితరులు చిత్ర సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## రథం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి: అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భావదేవుని రథం పనులను త్వరితగతిన పూర్తి చేసి స్వామి వారి దేవస్థానం వద్ద అందుబాటులో ఉంచాలని రథం పనుల నిర్మాణ కాంట్రాక్టర్ ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు.పట్టణంలోని తూర్పు సత్రంలో స్థలం లో నిర్మాణం జరుగుతున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావ నారాయణ స్వామి వారి రథం పనులను బుధవారం ఆయన బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ కోటి రూపాయల వ్యాయంతో భావదేవుని రథం నిర్మించాలని ప్రతిపాదనలు చేయగా రూ 85 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని,మరో 15 లక్షల తాను స్వామి వారి రథం నిర్మాణం కు విరాళంగా అందజేసినట్లు పేర్కొన్నారు.ఇప్పటికే చాలా వరుకు పనులు అయ్యాయని,త్వరలోనే పనులు పూర్తి చేసుకొని వేదమంత్రాలతో అర్చకుల ద్వారా ప్రత్యేక పూజలు రథం పూజలు అందుకుంటుందని తెలిపారు. వచ్చే భావనారాయణ స్వామి రథోత్సవానికి స్వామి వారు నూతన రథంపై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,బాబు నాగేంద్ర, కోట్ర రామకృష్ణ, మోహన్ గౌడ్, బొడ్డు కృష్ణ చైతన్య, నాసిన మణికుమార్,కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాదభీమా పాలసీ ఎంతో ముఖ్యం





**డా. మణిబాబు, బొద్దులూరి ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు పోస్టల్ ప్రమాద భీమా పాలసీ నమోదు శిబిరం ప్రారంభం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ ఎదురు ఉన్న రెవెన్యూ అసోసియేషన్ భవన్‌లో పోస్టల్ ప్రమాధ భీమా పాలసీ నమోదు కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డా. జాలాది మణిబాబు శిబిరాన్ని ప్రారంభించారు. విశిష్టఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరు ఆంజనేయులు పాలసీ నమోదు అయిన పత్రాన్ని జర్నలిస్టు సోదరులకు అందజేశారు. అనంతరం డా. జాలాది మణిబాబు మాట్లాడుతూ అనునిత్యం ప్రమాదటంచుల్లో ఉద్యోగ విధులు నిర్వర్తించే జర్నలిస్టులకు పోస్టల్ ప్రమాధ భీమా పాలసీని ఏర్పాటు చేయడంపై ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్‌ను అభినందించారు. అసోసియేషన్‌కు తమ వంతు సహాయ సహకారాలు వెల్లప్పుడూ ఉంటుందన్నారు. బొద్దులూరి అంజనేయులు మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధి నిర్వాహణలో నిమగ్నమ్యే ప్రతీ ఒక్క జర్నలిస్టుకు ప్రమాద భీమా పాలసీ అవసరం అన్నారు. ఎదైనా జరగరాని ప్రమాదం జరిగితే వారి కుటుంబం రోడ్డున పడకుండా ఈ పాలసీలో ఆర్థిక భరోసాను అందిస్తాయని వివరించారు. అసోసియేషన్‌ను తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్ష అధ్యక్షులు జీ. అజయ్ బాబు మాట్లాడుతూ పాలసీ నమోదు శిబిరానికి రాని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు ఎవ్వరైనా రాలేకపోయి ఉంటే వారు అసోసియేషన్ కార్యవర్గాన్ని సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఒంగోలు వసంత్‌కుమార్, ఉపాధ్యక్షులు అంగలకుర్తి ప్రసాద్, ట్రెజరర్ వేసుకోగు కోటయ్య, కమిటీ సభ్యులు సర్వేశ్వరరావు, శ్రీలేఖ అజయ్, బుజ్జి, వెస్పా, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేరచట్టాలను ఉపసంహరించుకోవాలి

**- 26న ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో అవగాహన సదస్సు**
**- సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన వామపక్ష పార్టీలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన మీద చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 26వ తేదీన ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఎం నాయకులుజీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎస్ స్వామి, ఎంఎస్ సాయి, సిపిఐ ఎం న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సాగర్ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని లౌకిక, ప్రజాస్వామ్య విలువలు, సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. నియంతృత్వ చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎటువంటి సంప్రదింపులు చేయకుండానే మూడు నూతన నేర చట్టాలు జులై 1 నుండి అమలు చేస్తుందన్నారు.

ఈపాటికే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మూడు నెలల వ్యవసాయ చట్టాలను అమలులోకి తెచ్చింది అన్నారు. నూతన చట్టాలు ఎటువంటి ప్రమాదకరమైనవో తెలియజేస్తూ ఈనెల 26వ తేదీన ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో నిర్వహించే సదస్సుకు ప్రజాస్వామ్య వాదులు, సామాజికవేత్తలు, మేధావులు, విద్యావంతులు, లాయర్లు, లా విద్యార్థులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్ర ప్రసాద్ ముఖ్య వక్తగా హాజరవుతారని తెలిపారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడే నల్లచట్టం రద్దు

**మొదటి పేజీ తరువాయి** వందకు పైగా ఇసుక రీచ్ లలో వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా ఇష్టం వచ్చినట్టుగా ధరలు నిర్ణయించి విక్రయించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆరోపించారు.రాష్ట్రంలో ఏఎంసి ఆవరణలు, స్కూల్ గ్రౌండ్స్ ను జెపి వెంచర్స్ ఆక్రమించి ఇసుక వ్యాపారం సాగించిందన్నారు. గడిచిన ప్రభుత్వంలో ఎక్కడా కూడా పారదర్శకత లేకుండా సిస్టం, ఒక రికార్డు లేకుండా సొంత ఇంట్లో వ్యవహారం లాగా నడిపారని దుయ్యబట్టారు. వీటిపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ముక్కు పిండి వసూలు చేయాలన్నారు. జేపీ వెంచర్స్ ముసుగులో ఉన్న బినామీలు సంస్థలు, దాని వెనక ఎవరెవరు ఉన్నారని నిజాలను నిగ్గు తేల్చి ప్రజలకు వివరించాలన్నారు. మైనింగ్ డైరెక్టర్‌గా ఉన్న వెంకట్ రెడ్డి హయాంలో తవ్వకాలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

**ఆస్తులను కొల్లగొట్టేందుకే ల్యాండ్ టైటిలింగ్**

ప్రజల ఆస్తులను సంపదను కొల్లగొట్టేందుకు వారికున్న భూమిపై హక్కులు హరించేందుకే వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేసిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ప్రజలకు నిద్రలేని రాత్రులను మిగిల్చిన ఈ నల్ల చట్టాన్ని రద్దు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశామని ఆయన గుర్తు చేశారు ఈ బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమర్జెన్సీ టైంలో సైతం ఇలాంటి చట్టాలు తీసుకురావడానికి గతంలో ప్రభుత్వాలు భయపడ్డాయని కానీ ప్రజాస్వామ్యం ముసుగులో ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి బూటకపు మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తుల హక్కులను హరించి వాటిని భక్షించేలా కుట్రలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ప్రజల ఊపిరిపించుకున్నారని లోపభూయిష్టంగా ఉన్న ఈ చట్టం తీసుకురావడంలో వైసిపి ఒక కుట్ర కుతంత్రాలకు పాల్పడిందన్నారు. జగన్మోహన్ రెడ్డి నియమించుకున్న 23 మంది అధికారులతో ఈ రాష్ట్రంలోని మూడు కోట్ల ఎకరాలకు పైగా ఉన్న భూమి మీద అధికారాన్ని పొందాలని కుట్ర పన్నారని, ప్రజలంతా దీన్ని గుర్తించి వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి,ప్రజా ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకొచ్చుకున్నారని తెలిపారు. ఇలాంటి చట్టాలను చేసిన వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన ఆవశ్యకత ఉందని ప్రభుత్వాన్ని కోరారు. దాదాపు 553 సివిల్ కోర్టుల అధికారాలని మొత్తం కూడా రద్దుచేసి జిల్లా అప్పిలేట్ అథారిటీలో వీళ్ల కూర్చోబెట్టుకున్న మనుషులకు అధికారాన్ని కట్టబెట్టి ఆ భూమి హక్కులను హరించేల కుట్ర పన్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం చాలా దుర్మార్గం అయిందని, ఇలాంటి చట్టం ప్రజాస్వామ్య దేశంలో అమలు చేయడం అనేది దురదృష్టకరమన్నారు. ఇలాంటి చట్టాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు వారి భూమిపై హక్కులు కల్పించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రజలు రైతాంగ పక్షాన ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# జిల్లా అభివృద్ధికి రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా అభివృద్ధికి రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటి డిమాండ్ చేసింది. ఈమేరకు ఆపార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, అభివృద్ధికి నిధులు కేటాయించాలని గతంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేశామని పేర్కొన్నారు. ఆపోరాటంలో 53మంది సిపిఎం నాయకులు, కార్యకర్తలు జైలుకు పోవడం జరిగిందన్నారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని జిల్లా పరిషత్తు ముట్టడించామని గుర్తుచేశారు. ఆనాటి పాలకులు వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని జడ్పీ సమావేశంలో తీర్మాణం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదాకు బదులుగా బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజి ఇస్తామని ఆనాడు కేంద్రం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఆమేరకు రాష్ట్రానికి నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని చెప్పారు. ప్రత్యేక హెూదా అనేది రాష్ట్ర ప్రజల ఆకాంక్షఅని తెలిపారు. దానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడాలని సూచించారు. రాజధాని అభివృద్ధికి రూ 15వేల కోట్లు ఇస్తామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని బడ్జెట్లో కేంద్రం చెప్పిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అలా కాకుండా కేంద్రం బడ్జెట్లో చెప్పిన అంశాలను కేవలం కాగితాలకే పరిమితం చేసి వంచనకు గురిచేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# ఐఐఐటిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలి: సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐఐఐటి ఒంగోలు కాలేజీలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు వెంటనే జీతాలు విడుదల చేయాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం సమితి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ఆరు నెలలుగా జీతాలు లేక క్రింది స్థాయి ఉద్యోగస్తులు అటెండర్లు, సెక్యూరిటీలు, స్వీపర్లు, తీవ్రంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. వెంటనే వారికి జీతాలు విడుదల చేసే విధంగా కాలేజ్ డైరెక్టర్ మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌లు చర్యలు తీసుకోవాలని సుజన్ మాదిగ అన్నారు. ఒక నెల జీతం లేకపోతేనే ఇబ్బంది పడుతున్న ఈ రోజుల్లో, గత ఆరు నెలలుగా జీతాలు లేక వారు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వారిలో ఎక్కువ శాతం పని చేసేవారు దళిత, అట్టడుగు వర్గాలే కాబట్టి చాలా కష్టంగా జీవితం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. కాలేజీలో ప్రధానంగా అగ్ర కులానికి చెందిన సురేష్, మనోజ్, మోజేష్‌లు క్రింది స్థాయి ఉద్యోగస్తులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారు వారి వెకిలి చేష్టలతో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. వీరిపై అనేకమార్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో కాలేజ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, అయినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని ఆయన అన్నారు.

# ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌ను కలిసిన వినుకొండ రాజారావు బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైద్యారోగ్య శాఖ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ కమీషనర్ చెరుకూరి హరి కిరణ్‌ని ఆంధ్రప్రదేశ్ ఐ.పియం ఉద్యోగులసంఘం రాష్ట్రఅధ్యక్షుడు వినుకొండ రాజారావు, వారి మిత్ర బృందం నేడు మంగళగిరిలోని కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఐ.పియం డిపార్ట్ మెంట్‌కు రాష్ట్ర స్థాయి చీఫ్ వాటర్ ఎనలిస్ట్, డిప్యూటీ చీఫ్ ఎనలిస్ట్, చీఫ్ పబ్లిక్ ఎనలిస్ట్, డిప్యూటీ పబ్లిక్ ఎనలిస్ట్ పోస్ట్‌లు 10వ షెడ్యూల్‌లో ఉన్నాయని, వాటిలో ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన సింగిల్ పోస్ట్‌లు రాలేదని వాటిని తెప్పించుకునేందుకు చొరవ చూపాలని వినతిపత్రం సమర్పించారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయానికి

# క్యూ కట్టిన వైసీపీ బాధితులు



- వినతులు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- భూముల సమస్యలపైనే అత్యధిక అర్జీలు

రేపల్లే, అమరావతి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్ర మంలో భాగంగా బుధవారం నాడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో కలిసి రాష్ట్ర రెవి న్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్ర సాద్ ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. వీటిల్లో అత్యధిక భాగం గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమణలు, అక్రమాల కు సంబంధించిన వినతులే ఉన్నాయి. తమ భూముల ను ఆక్రమించుకు న్నారంటూ పేదలు, మహిళలు, ముసలివారు పెద్ద సంఖ్యలో వచ్చి వినతలు ఇచ్చారు. అలాగే తమ భూము లను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయా లని మరికొంత మంది కోరారు. గ్రామ సహాయకుల సంఘం ప్రతినిధులు మంత్రి అనగానిని కలిసి గత వైసీపీ ప్రభుత్వం తమకొస్తున్న డీ ఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని, తమకు న్యాయం చేయాలని కోరారు. విద్యా, విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించి కూడా వినతులు వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్ర సాద్ అన్ని వినతులను స్వీకరించి శాఖల వారీగా విభజిం చి ఆయా సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఠాపురంలో తనకున్న 4 సెంట్ల భూమిని వైసీపీ నేత ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని రేపల్లే నియోజకవర్గం గూడవల్లికి చెందిన జి.వాణిశ్రీ చెప్పారు. తన తల్లితం డ్రులు తనకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన 33 సెంట్ల స్థలం పైన వైసీపీ నేతల కన్నులు పడ్డాయని, ఆ భూమిని చౌకగా కొట్టేసేందుకు తనను అమ్ముకోని వ్వకుండా గత ఏడాది కాలం నుండి ఇబ్బందులు పెడుతున్నారని మాచర్లకు చెందిన బత్తుల లక్ష్మీ చెప్పా రు. రేపల్లేలో తన పేరు మీద ఉన్న స్థలం, రెండస్థుల ఇళ్లు అసైన్ ల్యాండ్ జాబితాలో చేర్చారని, కానీ తాను 20 ఏళ్ల పై నుండి ఈ ఆస్థికి అన్ని రకాల పన్నులు కడుతున్నానని, తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, తనకు న్యాయం చేయాలని రెపల్లేకు చెందిన భారతీ మంత్రి అనగానిని కోరారు. ఇలా బుధవారం వచ్చిన అర్జీల్లో 90 శాతం వరకు భూములకు సంబంధించిన సమస్యల వినతులే వచ్చాయి. వీటన్నింటికీ అధికా రులకు పంపించి పరిష్కారం చూపిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అర్జీదారులకు హామీనిచ్చారు.



# అవును దేశమంతా ఏపీ వైపు చూస్తుంది

- ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి సాధ్యం
- దేశం ఏపీ పాలన వైపు చూస్తుంది
- చరిత్రత్మక నిర్మాణంగా ఏపీ రాజధాని
- బీజేపీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏర్పాటు తర్వాత అధికారం చేపట్టిన అనంతరం 2024 కేంద్ర బడ్జెట్ సమావేశంలో కేంద్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక స్థానం కల్పించా రని చెప్పారు. రాజదాని నిర్మాణానికి 15 వేల కోట్లు మంజూరు చేయడంతో పాటు, రాష్ట్రానికి అవసరమైన నిధులను మంజూ రు చేయడానికి పార్లమెంట్ సాక్షిగా ప్రకటిం చారన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుం టామని చెప్పా రు. రాజధాని లేని రాష్ట్రానికి,రాజదాని నిర్మా ణానికి కేంద్ర ప్రభుత్వం నిధులను ప్రక టిం చడంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల సహకారం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లా లో,7 జిల్లాలు వెనకబడి ఉన్నాయని,వాటికి స్పెషల్ ప్యాకేజీ ప్రకటిం చారన్నారు.ఉన్నత చదువులు చదివి ఉద్యో గ అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాల కు ఉద్యో గాలు వెతుకుంటూ వెళుతున్నారని,అలా కాకుండా రాష్ట్రంలో పరిశ్రమలు నిర్మించి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏపీని మరింత అభివృద్ధి చేసేం దుకు ముందుకు వస్తుందని చెప్పారు.తీర ప్రాంతలను అభివృద్ధి కార్యక్రమాలు చేయ డానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నా యని,గతంలో ఎప్పుడూ లేని విధంగా అద్భుతమైన సాంకేతిక పాలన అందిస్తుం దన్నా మని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నూతన ఉత్తేజం తో పాలన చేస్తుందని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రక టించిన పథకాలను ప్రజలకు అందించే విధంగా అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి భారతీయ పార్టీ తరపున అన్ని విధాలుగా పూర్తి సహకారం ఉంటుంది.రాష్ట్ర అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ముద్ర ప్రత్యేకంగా ఉంటుం దని చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సమయంలో హేళన చేశారని హేళన చేసిన వ్యక్తులే నేడు అటు దేశంలో ఇటు రాష్ట్రం లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలు చేస్తు న్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆశ్చర్య పోతున్నారు అన్నారు. దేశంలో అన్ని నగరా లను అన్ని రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేం ద్ర మోడీ మంత్రి వర్గం అభివృద్ధి చేస్తుంటే, ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ విప్లవాత్మకమైన పాలన అందిస్తూ అభివృద్ధికి శ్రీకారం చుడు తున్నారన్నారు. గత ఐదు సంవ త్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడు దూరంగా ఉందని ఎన్డీఏ కూటమి ఏర్పడిన 50 రోజుల పాలన లోనే ప్రజలకు మంచి పాలన అందిస్తున్నా రని కొనియాడా యారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు బాబు నాగేంద్ర, బొడ్డు కృష్ణ చైతన్య, కొక్కిలీగడ్డ శ్రీనివాసరాజు, నాసిన మణికు మార్, మణియాదవ్, కొట్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఆవశ్యకత గురించి

# ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నేరాల నియంత్ర ణలో, నేరాల పరిశోధనలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని జిల్లా ఎస్పి తుషార్ డూడి తెలిపారు. జూన్ 24 న బుదవారం సిసి కెమెరాల ఆవశ్యకతను గురించి జిల్లా ఎస్పి వివరించారు. బాపట్ల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు, నేరస్తులు నేరం చేసే విధానం అనేక విధాలుగా ఉంటున్నా యన్నారు. అందువలన నేరాలను చేదించడం పోలీస్ శాఖకు సవాలుగా మారుతుందని తెలిపారు. సీసీ కెమెరాల ఆదారంగా నేరాలను వేగవంతంగా చేదించ వచ్చునని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్ళు, రద్దీ ప్రదేశాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలని అధికా రులకు సూచించారు. సీసీ కెమెరాలు వున్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చెయ్యడా నికి బయపడతారని, మహిళలకు, వ్యాపా రస్తులకి భద్రత పెరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలలోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పరిశీలించడం వలన ముం దస్తుగా నేరాలు జరగకుండా నియంత్రిం చవచ్చని, అంతేకాకుండా నేరం జరిగిన తర్వాత నిందితుల కదలికలను గుర్తించ డానికి, నిందితులు ఎవరనేది తెలుసుకో వడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాల వలన కలిగే ప్రయోజనాల గురించి, వాటి ఆవశ్యకతను గురించి ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించు కుంటూ వుండాలన్నారు. సీసీ కెమెరాల వలన 24/7 గంటలు నిఘా ఉంటుందని, దుకాణాల వద్ద, ఇంటి పరిసరాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే పటిష్టమైన భద్రత లభిస్తుందని, ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలలు వారి ఇంటి పరిసరాలలో, రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి ప్రజలకు సూచించారు.

# వాడరేవు- పిడుగురాళ్ల వెళ్ళు జాతీయ రహదారి నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మించే జాతీయ రహదారితో బాపట్ల జిల్లాకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. ఎన్ హెచ్ ఏ-167ఏ ఓడరేవు నుంచి పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణ పను లను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలసి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్ హెచ్ ఎ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల జాతీయ రహ దారి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. చీరాల ఓడరేవు నుంచి పిడు గురాళ్ల వరకు 47 కిలోమీటర్ల పొడవునా నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులపై ఆయన ఆరా తీశా రు. నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి ప్రణాళిక, మ్యాప్ లను పరిశీలించారు. టెండర్ దారులు 13 శాతం గా చేపట్టిన నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. తదు





పరి పర్చూరు మండలానికి చేరుకున్నారు. ప్రధాన పంట కాలువ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి, మేజర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు.మత్స్య సంపద, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి నిర్మా ణంలో ఉన్న జాతీయ రహదారి ఎంతో కీలకంగా మార నుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఓడరేవు నుంచి పిడుగు రాళ్ల వరకు నూతనంగా నిర్మించే ఎన్ హెచ్ ఏ-167ఏ జాతీయ రహదారికి రూ.667 కోట్లు నిధులు విడుదల య్యాయన్నారు. చీరాల మండలం ఓడరేవు వద్ద మొదల య్యే జాతీయ రహదారి పర్చూరు వరకు సాగు తుంద న్నారు. 35 కిలోమీటర్ల మేర బాపట్ల జిల్లాలోనే రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారి నిర్మా ణం కొరకు 103 హెక్టార్ల భూమి అవసరం కానుంద న్నారు. 22.30 హెక్టార్ల భూమి ప్రభుత్వానికి చెందినది కాగా, మిగిలిన 82.70 హెక్టార్లను భూ సేకరణ చేయా ల్సి ఉందన్నారు. నాలుగు లైన్లతో నిర్మించే జాతీయ రహ దారి 24 మీటర్ల వెడల్పు ఉంటుందని చెప్పారు. జిల్లా లో నుంచి వెళ్లే ఈ రహదారి 2025 డిసెంబర్ నెల చివ రి నాటికి పూర్తయ్యే లా చర్యలు తీసుకుంటున్నామ న్నా రు. నాలుగు మేజర్ బ్రిడ్జిలు, ఆరు అండర్ పాస్ లు ఉండేలా ప్రణాళికతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణ పను లలో నాణ్యతలో రాజీ పడరాదని ఎన్ హెచ్ ఏ ఇంజినీ రింగ్ అధికారులను ఆదేశించారు. ఓడరేవు నుంచి వచ్చే సముద్రంలోని మత్స్య సంపద విక్రయాలు ఇకనుంచి మరింతగా పెరుగుతాయన్నారు. వ్యవసాయ ంపై ఆధార పడిన బాపట్ల జిల్లాలోని వ్యవసా య ఉత్పత్తులను ఎగు మతి చేయ డానికి మార్గం సుగు మం అవుతుందన్నారు. ఆయన వెంట బాపట్ల, చీరాల ఆర్డీఓలు జి రవీందర్, జి సూర్య నారాయణరెడ్డి, ఎన్ హెచ్ ఏ ఇంజినీరింగ్ అధికారులు, రెవిన్యూ, తది తరులు పాల్గొన్నారు.



## మంత్రి గొట్టిపాటిని కలిసిన పువ్వాడి

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కలిశారు. విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ ఎన్నికైన సందర్భంగా బుధవారం అమరావతిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్‌లు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్

చీరాల, మేజర్‌న్యూస్: ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మించే జాతీయ రహదారితో బాపట్ల జిల్లాకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ఎన్‌హెచ్‌ఏ-167ఏ ఓడరేవు నుంచి పిడుగురాళ్ల జాతీయ రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు కలసి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్‌హెచ్‌ఎ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. చీరాల ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు 47 కిలోమీటర్ల పొడవునా నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులపై ఆయన ఆరా తీశారు. నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి ప్రణాళిక, మ్యాప్‌లను పరిశీలించారు. టెండర్ దారులు 13 శాతంగా చేపట్టిన నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు.మత్స్య సంపద, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి ఎంతో కీలకంగా మారనుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నూతనంగా నిర్మించే ఎన్‌హెచ్‌ఏ-167ఏ జాతీయ రహదారికి రూ.667 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు. 35 కిలోమీటర్ల మేర బాపట్ల జిల్లాలోనే రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణం కొరకు 103 హెక్టార్ల భూమి అవసరం కానుందన్నారు. 22.30 హెక్టార్ల భూమి ప్రభుత్వానికి చెందినది కాగా, మిగిలిన 82.70 హెక్టార్లను భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు. నాలుగు లైన్లతో నిర్మించే



జాతీయ రహదారి 24 మీటర్ల వెడల్పు ఉంటుందని అన్నారు. జిల్లాలో నుంచి వెళ్లే ఈ రహదారి 2025 డిసెంబర్ నెల చివరి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.నాలుగు మేజర్ బ్రిడ్జిలు, ఆరు అండర్ పాస్‌లు ఉండేలా ప్రణాళికతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ పడరాదని ఎన్‌హెచ్‌ఏ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఓడరేవు నుంచి వచ్చే సముద్రంలోని మత్స్య సంపద విక్రయాలు ఇకనుంచి మరింతగా పెరుగుతాయన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలోని వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి మార్గం సుగుమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు జి.రవీందర్, జి సూర్యనారాయణరెడ్డి, ఎన్‌హెచ్‌ఏ ఇంజినీరింగ్ అధికారులు, రెవిన్యూ, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోవాలా నిజాయితీ

### ఆటోలో మరిచిపోయిన సూట్ కేసును పోలీసులకు అప్పగింత

### ఆటో డ్రైవర్‌ను అభినందించి, సన్మానించిన జిల్లా ఎస్పీ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆటోలో మర్చిపోయిన సూట్ కేసును పోలీసు వారికి అప్పగించి నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్‌ని జిల్లా ఏఆర్ దామోదర్ అభినందించారు. వివరాల్లోకి వెళితే మద్దిపాడు, పెద్దకొత్తపల్లికు చెందిన నూతలపాడు శివ ప్రసాద్ (47సం) అనే వ్యక్తి ఏపి 27 టిఎక్స్ 0670 నెంబర్ గల ఆటోను నడుపుతూ ఉండగా 23.07.2024 రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఒంగోలులోని సుజాత నగర్ వద్దకు వచ్చేసరికి పరిటాల సురేష్ కుటుంబ సభ్యులు సూట్ కేసుతో ఆటో ఎక్కారు. ఒంగోలులోని లక్కీ షాపింగ్ మాల్‌కు వెళ్ళాలని చెప్పగా ఆటోను అక్కడికి తీసుకోని వెళ్లాడు. అంతటా ఆటో డ్రైవర్‌కు బాడుగ డబ్బులు ఇచ్చి షాపింగ్ మాల్‌లోకి వెళ్ళుతూ వారితో తీసుకోని వచ్చిన సూట్ కేసును ఆటోలో మర్చిపోయారు. తన ఆటోలో సూట్ కేసును అద్దంకి బస్టాండ్ సెంటర్ వద్ద గమనించి మర్చిపోయిన వారి కోసం షాపింగ్ మాల్ వద్ద వెతకగా వారు కనిపించకపోవడంతో ఆ సూట్ కేసును ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసు వారికి అప్పజెప్పారు. అంతట పోలీసు వారు ఆ సూట్ కేసును ఓపెన్ చేసి చూడగా అందులో సుమారు 7 సవర్ల గల హారం, నెక్లెస్ గల బంగారు ఆభరణాలు (వాటి విలువ సుమారు రూ.2,50,000) విలువైన బట్టలు ఉన్నట్లు గుర్తించారు. కొంత సమయం తరువాత సూట్ కేసును లక్కీ షాపింగ్ మాల్ దగ్గర ఆటోలో మర్చిపోయినట్లు పిర్యాదు చేయటానికి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గరకు పరిటాల సురేష్ వెళ్ళగా ఆ సూట్ కేసును చూపించగా తనదేనని చెప్పారు. అందులోని బంగారపు వస్తువులను, బట్టలను చెక్ చేసుకొనగా అన్ని సరిగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆ సూట్ కేసును బంగారు ఆభరణాలను తాలూకా పోలీస్ సిఐ షేక్ ఖాజావలి భాదితులకు అందజేశారు. విలువైన బంగారు ఆభరణాలతో దొరికిన సూట్ కేసును ఎంతో నిజాయితీగా పోలీసులకు అప్పగించి తన ఔనత్యం చాటుకున్న ఆటో డ్రైవర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ శాలువా కప్పి





సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. బంగారమున్న సూట్ కేసును తమకు తిరిగి అప్పగించి తమలో తిరిగి ఆనందాన్ని నింపినందుకు ఆ వ్యక్తి మరియు వారి కుటుంబ సభ్యులు పోలీసులకు ఆటో డ్రైవరుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సీఐషేక్ ఖాజావలి పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో వెంకట రమణయ్య జయంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు గ్రంథాలయోద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించటం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి అయ్యంకి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణ గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతము విశేష కృషి చేశారు. గ్రంథాలయ ఉద్యమకారుడుగా, గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారని ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు. పత్రికా సంపాదకుడు. గ్రంథాలయ సర్వస్వము అనే పత్రికను నిర్వహించాడు. ఈయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచాడు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్ బాబు, టి.కృష్ణవేణి, వై.మృదుల్ కుమార్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య, సామాజిక కార్యకర్త నున్నా ఆంజనేయులు, పాఠకులు పాల్గొన్నారు.



## పృథ్వీ కృష్ణకు డాక్టరేట్ ప్రదానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ విభాగానికి చెందిన అంబూరి పృథ్వీ కృష్ణ చెన్నై, సత్యభామ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అందుకోవడం జరిగింది. డా.జి.సింథిల్ కుమార్ గైడెన్స్‌లో థర్మల్ విభాగంలో ఇన్‌ఫ్లూయన్స్ ఆఫ్ నానో పార్టికల్స్ అండ్ బబుల్స్ ఇన్ హీట్ ట్రాన్స్‌ఫర్ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధనకు డాక్టరేట్‌ను అందుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ రీసెర్చ్ డా.అనీల్‌కుఆమర్, డీన్ అకడమిక్స్ డా.సివి సుబ్బారావు, డీన్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఎవల్యూషన్ డా.టి.ఆర్.చైతన్య, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి, అధ్యాపక సిబ్బంది పృథ్వీ కృష్ణను అభినందించారు.

## బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన గునుపూడి,పండు



పొదిలి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి మరియు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడువిద్యుత్ సరఫరా నిలిపివేత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని కోవిలంపాడు విద్యుత్ ఉపకేంద్రం వద్ద జాతీయ రహదారి నిర్మాణంలో రహదారి వెంబడి నిర్మించిన 33కెవి టవర్స్ మీదకు ప్రస్తుతం ఉన్న లైన్ మార్చుతున్నందున గురువారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం కలుగునని, వినియోగదారులు సహకరించి గమనించగలరని మండల విద్యుత్ అధికారి కె.మోహనరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## జాషువా పద్యాలు సమాజానికి మేలుకొలుపు

దర్శి, మేజర్‌న్యూస్: గుర్రం జాషువా రచించిన పద్యాలు సమాజాన్ని మేలు కొల్పయని ఎ.ఆర్.ఎస శాస్త్ర వేత్త డాక్టర్ వరప్రసాద్ అన్నారు. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో రాష్ట్ర దళిత సేన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాసిపూడి మోషే అధ్యక్షతన గుర్రం జాషువా 53వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్య అతిథులుగా శాస్త్రవేత్త వరప్రసాద్ మాట్లాడుతూ సమ సమాజం కోసం గుర్రం జాషువా రచించిన పద్యాలు సమాజాన్ని మేల్కొపాలని ఆయన కొనియాడారు. ముందుగా చిత్రపటానికి దళిత ప్రజా సంఘాల నాయకులు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన, ప్రజాసంఘాలు రాచపూడి మోస, గర్నెపూడి ప్రేమ్ కుమార్, గోవింద్ ప్రసాద్, పాలిపోగు డక్లెస్, జీవి రత్నం, గంధం ఇర్మియ, జనరల్ పల్లి జోసెఫ్, నాగమణి, మల్లెల జాన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకిలో జాషువా 53వ వర్ధంతి కార్యక్రమం

అద్దంకి, మేజర్ న్యూస్: నవయుగ కవి చక్రవర్తి,కళా ప్రపూర్ణ గుర్రం జాషువా 53 వ వర్ధంతి కార్యక్రమాన్ని జాషువా సాహిత్య వేదిక, రోటరీ క్లబ్అఫ్ సింగరకొండ అద్దంకి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తపసుమర్తి పాలెంలోని గుర్రం జాషువా విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.విద్వాన్ జ్యోతి చంద్రమౌళి అధ్యక్షత వహించిన ఈ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ గుర్రం జాషువా నాటి సమాజం లోని కుల మత వివక్షలకు వ్యతిరేకంగా తన కవిత్వాన్ని ఆయుధంగా మలచి సమాజాన్ని చైతన్య పరచారాని పేర్కొన్నారు. గబ్బిలం, ఫిరదౌసి వంటి అనేక గొప్ప ఖండ కావ్యములు రాసి గొప్ప కవిగా పేరు ప్రాఖ్యాతులు సంపాదించి చెళ్ళపల్లి వెంకట కవి చేత గండపెండేరం తొడిగించుకున్నారు. ఆయన రాసిన స్మశాన వాటిక లోని పద్యాల ద్వారా సత్య హరిచంద్ర నాటకం బాగా ప్రసిద్ధి చెందినదన్నారు.ఆయన రచనల ద్వారా నాటి యువతలో అభ్యుదయ భావాలు ప్రేరేపించారు. దివాకరదత్తు, అన్నమనేని వెంకట్రావు, చెన్నుపాటి రామాంజనేయులు, పి సిహెచ్ కోటయ్య, జాషువా పద్యాలు



పాడి ఉత్తేజ పరిచారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, అద్దంకి లేవిప్రసాద్, మన్నం త్రిమూర్తులు, జ్యోతి రమేష్, నాగేశ్వరావు, బాలు, అంజయ్య, ఇతర సాహిత్యభిమానులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ పితామహుడు వెంకట రమణయ్య జయంతి

దర్శి, మేజర్‌న్యూస్: గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య జయంతి ఉత్సవాలను దర్శి గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమ నేత, గ్రంథాలయ పితామహులుగా కీర్తి ప్రతిష్టలు అందుకున్న మహెూన్నత వ్యక్తి అని అన్నారు. నేటి యువతకి ఆయన ఆదర్శం అన్నారు. స్వర్గీయ అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుర్రం జాషువాకు ఘన నివాళులు

అద్దంకి, మేజర్ న్యూస్: ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువా 53 వ వర్ధంతి కార్యక్రమం అద్దంకి మెయిన్ రోడ్ లోని ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద ఘనంగా నిర్వహించారు.ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన గొప్ప కవి మాత్రమే కాదు మంచి సంఘ సంస్కర్త అనీ తన కవితలు పద్యాలు ద్వారా సమాజంలోని కులమత అంటరానితనంతో పాటు ఇతర రుగ్మతలను కూడా పారద్రోలిన మహాకవి అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంకు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు అధ్యక్షత వహించగా కవులు సాహితీవేత్తలు వారణాసి రఘురామశర్మ, రోటరీ ట్రెజరర్ మాలాది శ్రీనివాసరావు, అన్నమనేని వెంకటరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చెన్నుపాటి రామాంజనేయులు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్లూరి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యంకి వెంకట రమణయ్య జయంతి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమనేత, పితామహుడుగా కీర్తి ప్రతిష్టలు అందుకున్న స్వర్గీయ అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



## వెంకట రమణయ్యకు ఘన నివాళులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత అయ్యంకి వెంకట రమణయ్య 134 జయంతి వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా వెంకట రమణయ్య చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ప్రియాంక, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం బుధవారం మండల కేంద్రమైన సియస్ పురం పట్టణంలో వి.ఆర్.నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని నెలవారీ నివేదికలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు పిల్లలకు నిర్ణీత సమయంలో తప్పనిసరిగా పోషణ పదార్థాలు అందించాలని అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది సమయపాలన పాటించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ప్రజారోగ్యం శుభ్రత పరిశుభ్రత విషయంలో గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లల ఎత్తుబరువులు తప్పనిసరిగా చూడాలని గర్భవతులకు బాలింతలకు శక్తివంతమైన ఆహారం తీసుకునే విధంగా



తగుజాగ్రత్తలు సూచించాలని విధులపట్ల నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల భారతీయ శిక్షాస్మృతిని భారతీయ న్యాయశాంతగా మార్చినదానిపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ శామ్యూల్, సూపరవైజర్ కృపావరం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ఆటో బోల్తా : డ్రైవర్ మృతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అరివేముల గ్రామంలో రహదారి మలుపువద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ మృతిచెందిన సంఘటన బుధవారం జరిగినది. యస్ఐ బి.ప్రేమ్ కుమార్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసునమోదు చేశారు. వివరాలకు మండలంలోని పెదగోగుల పల్లె గ్రామానికి చెందిన గుర్రంగురవయ్య(65) ఆటోనడుపుతూ జీవనం సాగించేవాడు. బుధవారం ఉదయం పెదగోగులపల్లె గ్రామానికి చెందిన వేల్పుల చినగురవమ్మ, భైరబోయిన గురవమ్మ, గుడిపాటి నాగమ్మ అనువార్లను చెర్లోపల్లి పంచాయతీ తుమ్మకుంట గ్రామంలో కార్యక్రమానికి తీసుకునివెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో అరివేముల గ్రామం దగ్గర మలుపువద్ద ఆటో బోల్తాపడగా ఆటో డ్రైవర్ గుర్రం గురవయ్య అక్కడికక్కడే మృతిచెందారు. ఆటోలో ఉన్న ప్రయాణికులకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందజేశారు. సమాచారం తెలిసిన వెంటనే స్థానిక యస్ఐ ప్రేమ్ కుమార్ సిబ్బందితో వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.





# విభిన్న వ్యాపారాలకు ఏపిఎస్ఎఫ్‌సి రుణ సదుపాయం

## ఏపీ ఎస్ఎఫ్‌సి మేనేజర్ శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో విభిన్న వ్యాపారాలు నిర్వహించే పారిశ్రామిక వేత్తలకు రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఏపీఎస్ఎఫ్సి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి.శ్రీనివాస రావు చెప్పారు. బుధవారం ఒంగోలులోని తమ బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనీ మాట్లాడారు. తయారి సర్వీసు రంగాలతో పాటు వాణిజ్య రంగానికి కూడా రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. వర్కింగ్ క్యాపిటల్‌కు కూడా రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. డిఐఇపిసి సభ్యులు వి.భక్తవత్సలం మాట్లడతూ ఏపీఎస్ఎఫ్సీలో సింగిల్ విండో సిస్టం అమలు జరుగుచున్నందున వ్యాపార వేత్తలకు మేలు కలుగుతందని చెప్పారు. జిల్లాలో అనేక రంగాలకు రుణ సదుపాయం కల్పించి ఉపాది అవకాశాలను మెరుగుపర్చినట్లు తెలిపారు.కేంద్రం బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి




44వేల కోట్లు కేటా యించడం పట్ల భక్తవత్సలం హర్షం వ్యక్తం చేశారు. ముద్ర రుణాలను 10 లక్షల నుంచి 20లక్షలకు పెంచడం పట్ల భక్తవత్సలం ఎన్డియే ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.సురేంద్ర బాబు, కె.శ్రీనివాస రావు, ఎన్.అనంత్ వంశి, వాసుదేవరావు, నరసింహారెడ్డి, ప్రవళిక పాల్గొన్నారు.

## సాగుపంటల పరిశీలన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పులిపాడులో సాగు చేసిన పెసర, మినుము, పంటలు ను వ్యవసాయ అధికారి ఎస్‌కె ఎం.డి ఫరుక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడితు పప్పు ధాన్యాలలో ఎదురు అయ్యే సమస్య కలుపు సమస్య ఒకటి అని సాధారణం గా పంట కాల పరిమితిలో మొదటి 30 రోజులు లోపు కలుపు సమస్యను పప్పు ధాన్యలు పంటలు తట్టుకో లేవని అన్నారు. విత్తిన వెంటనే లేదా రెండు రోజులు లోపు తగిన తేమ చూసుకొని ఎకరానికి ఒక లీటరు పెండిమితలిన్ రెండు వందలు లీటర్లు కలిపి పిచికారీ చేయాలన్నారు. పొగాకు లద్దె పురుగు ఆశించిన



పొలాలలో తెల్ల జిల్లెడగా ఆకులు మారతాయి. నివారణకు 500 మీ.లీ మోనోక్రొతపాస్ ఒక ఎకరానికి లేదా క్లోరో పైరిపాస్ పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



## 'గుర్రం జాషువా'కు ఘన నివాళి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సమాజంలో అణగారిన వర్గాలను తన రచనల ద్వారా జాగృతం చేసిన మహా కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా అని వైఎస్ భారతి సేవా సమితి అధ్యక్షురాలు పాటిబండ్ల రాజ సులోచన అన్నారు. గుఱ్ఱం జాషువా వర్ధంతి సందర్భంగా చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పాలెంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువతకి జాషువా జీవితం ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, మాజీ కౌన్సిలర్ పాటిబండ్ల శారద, మాజీ వార్డ్ మెంబర్ పాటిబండ్ల దానమ్మ, వీరితో పాటు క్రిస్టియన్ పాలెం వాసులు పాల్గొన్నారు.






## బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో ఎన్‌సిసి సెలక్షన్స్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు 34-ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌సిసి సెలక్షన్స్ జరిగాయి. ఈ సందర్భంగా సుబేదార్ మేజర్ పుష్పరాజ్, హవల్దర్-శ్రేష్ట, హవల్దర్ లక్ష్మీనరసింహారావు ల పర్యవేక్షణలో అర్హత కలిగిన బాలబాలికలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఎన్‌సిసి లో చేరడం వలన విద్యార్థులకు క్రమశిక్షణ అంకితభావం దేశసేవ అలవడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,స్కూల్ డీన్ రామారావు,ప్రిన్సిపాల్స్ మల్లికార్జున,నజీర్,సునీత మరియు తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు పంట సాగు ధృవీకరణ పత్రాలు పొందాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానులు నష్టపోకుండా పంట సాగు దారుల చట్టం-2019 చట్టం ద్వారా వారికి ఎలాంటి నష్టం జరగకుండా చట్టంలో సవరణ చేసినందున భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు పొందే లాగున ప్రతి రెవిన్యూ గ్రామంలో గ్రామసభలు జరుగుతున్నందున,ప్రతి కౌలు రైతు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని ఒంగోలు రెవిన్యూ డివిజన్ అధికారి జీవీ సుబ్బారెడ్డి తెలియజేశారు. తాళ్లూరు మండల తహసిల్దార్ కార్యాలయము నందు క్షేత్రస్థాయి సందర్శించిన రెవిన్యూ డివిజన్ అధికారి పంటసాగుదారుల పత్రం ప్రచార కరపత్రాల ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతుకు తను వేసిన పంటపైనే హక్కు ఉంటుంది కానీ, భూమిపైన కానందున ఈ విషయం గుర్తురికి భూ యజమానులు కౌలు రైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రం పొందుటకు సహకరించాలని ఆయన తెలియజేశారు. తదుపరి మండలంలోనీ కొర్రపాటివారిపాలెం, తాళ్లూరు, విఠలాపురం, లక్కవరం, తూర్పు గంగవరం, దారం వారిపాలెం, నాగంబోట్లవారిపాలెం గ్రామాలలో కౌలు రైతులకు, భూ యజమానులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు డిబిఆర్సి ఏరియా



కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకట్రావు, ఆయా గ్రామ స్థాయిలోని కౌలు రైతులు, భూ యజమానులు పాల్గొన్నారు.

## పెరటితోటల పెంపకంపై అవగాహన



దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి పంచాయితీలోని పోతన్న గూడెం నందు సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ (సిడబ్ల్యూఎస్) సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ కె.బాలరాజు ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు పౌష్టికాహార పెరటితోటల పెంపకంపై అవ గాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుకూరలు, తీగబారు కూరగాయలు, దుంపలు, క్యారెట్, బీట్ రూట్, మునగ వంటి 18 రకాల వేరు వేరు కూరగాయల విత్తనాలు కల్గిన కిట్స్ ఇవ్వడం జరిగింది. మన ఇంటి ఆవరణలో గల కొంత స్థలంలో కంచె ఏర్పాటు చేసుకొని ఈ 18 రకాల కూరగాయలు నాటుకొని ఎటువంటి రసాయనాలు పిచికారి చేయకుండా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కాషాయాలు పిచికారి చేయాలని సూచించుట జరిగింది. సిడబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో పెరటి తోటలకు కావలసిన కషాయలను జీవామృతం, ఘనజీవమృతం మొదలైనవి కూడా తాయారు చేసి పిచికారి చేయుటకు సహకరిస్తుందని తెలియచేసి పెట్టు బడులులేని ప్రకృతి వ్యవసాయం చేయుటకు ఆహార పంటలు పండించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని గూడెంలోని మహిళలకు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్ల తల్లులు, మహిళలకు పెరటితోటలు వేయుటకు విత్తనాలను పంపిణీ చేయుట జరిగింది.

## శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద భవనానికి 11 ఫ్యాన్లు బహుకరణ



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుక నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ భవనానికి కందుకూరు వాస్తవ్యులు దోనవల్లి రామారావు ధర్మపత్ని లలిత కుమారి కుటుంబ సభ్యులు 11 సీలింగ్ ఫ్యాన్లను అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యుల చేతులు మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి సహకరించిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పట్ల చిన్నచూపు తగదు

చీమకుర్తి, మేజరన్యూస్: సివిల్స్‌లో వికలాంగుల కోటాపై స్మిత సబర్వాల్ ఐఎయస్ చేసిన వ్యాఖ్యలపై చీమకుర్తి మండల ఉద్యోగ వికలాంగులు ఖండించడం జరిగింది. వికలాంగుల మనోభావాలను కించపరుస్తూ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మిత బనర్వాల్ వ్యాఖ్యానించడం రెండు తెలుగు రాష్ట్రాల వికలాంగుల మనోభావాలు గాయపరచడం జరిగిందని చీమకుర్తి పట్టణ వికలాంగుల ఉద్యోగులు ఖండించడం జరిగింది. వికలాంగులు సకలాంగులు కన్నా మిన్నగా ఎన్నో గొప్ప గొప్ప పనులు చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ రోజుల్లో ఉన్నత చదువులు చదివి ఉన్నత అధికారి హోదాలో ఉండి వికలాంగుల ప్రతిభను తక్కువ చేసి మాట్లాడటం మంచిది కాదని చీమకుర్తి పట్టణ వికలాంగ ఉద్యోగులు ఖండించడం జరిగింది. వికలాంగులకు క్షమాపణ చెప్పాల్సిందిగా కోరడం జరిగింది. చీమకుర్తి పట్టణ వికలాంగ ఉద్యోగులు రావులపల్లి తిరుపతయ్య, పుల్లగూర మధుబాబు, పాశం లక్ష్మి, శేషి రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా ఆమె వ్యాఖ్యలను ఖండించడం జరిగింది.



## విద్యార్థినికి ఆర్థిక సహకారం

చీరాల, మేజర్‌న్యూస్: ప్రతిభ కలిగిన విద్యార్దులకు ఆర్థికలేమి అడ్డంకి కాకూడదని బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు. బుధవారం చీరాల రోటరీ కమ్యూనిటీ హాలులో చీరాల రోటరీ క్లబ్ ఆర్థిక సహకారంతో విజయవాడ శ్రీచైతన్య కాలేజీలో ఐఐటి కోచింగ్ తీసుకొని, ఇంటర్‌లో 980 మార్కులు సాధించి,బీహార్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, పాట్నాలో సీటు సంపాదించిన బోగిరెడ్డి సంయుక్త అనే పేద విద్యార్థినికి చదువు నిమిత్తం రొటేరియన్, బండారుపల్లి హేమంత్ కుమార్ రూ.20వేలు, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చీరాల కృష్ణమూర్తి, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, డాక్టర్ బాబూరావు, మామిడాల శ్రీనివాసరావు, హరి నారాయణ, రోటరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత గుర్రం జాషువాని ఆదర్శంగా తీసుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: అంటరాని కులంలో పుట్టి తన కవిత్వంతో సామాజిక చైతన్యం కలిగించిన గుర్రం జాషువాను స్మరించుకోవడం నేటి యువతకు ఎంతో అవసరమని జగజ్జీవనరావు చైర్ పరిశోధకులు తేళ్ళ రాంబాబు అన్నారు. కవి కోకిల గుర్రం జాషువ 53వ వర్ధంతి సంధర్భముగా విజయనగర్ కాలనీ ఎంపీయూపి స్కూలు ఆవరణంలో డాక్టర్ బాబూ జగజ్జీవనరావు చైర్ పరిశోధకులు తేళ్ళ రాంబాబు ఆద్వర్యములో స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విధ్యార్ధులతో కలసి గుర్రం జాషువ చిత్రపటానికి పూలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తేళ్ళ రాంబాబు మాట్లాడుతూ సమాజములో అంటరాని కులంలో పుట్టి తన విద్యా మేధస్సు ద్వారా సమాజానికి పద్య రూపంలో కవితల రూపంలో సమాజానికి ఎంతో సేవ చేశారని అన్నారు. గబ్బిలం, శ్మశాన వాటిక కవితల రూపములో సమాజములో జరుగుతున్న విషయాలను ప్రజలకు అవగాహన కలిగించారని అన్నారు. గుర్రం జాషువా వంటి మహోన్నతమైన వ్యక్తిని స్మరించుకోవడం సమాజానికి, బావితరాల విద్యార్ధులకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు : జాయింట్ కలెక్టర్

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, వాగుపోరంబోకు భూముల్ని ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవనీ జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు అన్నారు. అద్దంకి పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఊరచెరువును కొందరు స్థానికులు ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఈవిషయమై ఈనెల 12వ తేదీన చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించి వెళ్లారు.తాజాగా జిల్లా సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జేసీ తొలిసారి బుధవారం అద్దంకి వచ్చారు. ఊరచెరువు భాగాన్ని పరిశీలించారు. ఆర్డీవో తో పాటు ఇన్చార్జి తహసీల్దార్ డి.సుధారాణి, పురపాలక కమిషనర్ ఎం. సత్యనారాయణ, రెవిన్యూ, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. అద్దంకిలో ఆక్రమణల పెరిపోయిన అంశంలో దీర్ఘకాలంగా ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని సూచనప్రాయంగా వెల్లడించారు. జరిగిందేదో జరిగిపోయింది. ఇకపై ఒక్క గుడిసె ఆక్రమించినాసిబ్బందిదే పూర్తి బాధ్యత అవుతుందని తెలుసుకోవాలన్నారు. ఇకపై



ఆక్రమణదారులెవ్వరూ ప్రభుత్వభూముల జోలికి వెళ్లాలంటే భయపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికపుడు రెవిన్యూ సిబ్బంది ఇలాంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. భూములను ఆక్రమించేందుకు సిద్ధం చేసుకున్న మెటీరియల్ ను తక్షణం రెవిన్యూ, పురపాలక కార్యాలయాలకు తరలించాలన్నారు. ఇంటి నంబరు, విద్యుత్తు మీటర్లు ఇవ్వొద్దన్నారు. శింగరకొండ వద్ద గతంలో స్టోన్ క్రషర్ కు కేటాయించిన ఐదుఎకరాల భూమిని నామ్ ఎక్స్ ప్రెస్ రహదారి నుంచే పరిశీలన చేశారు.

## ఢిల్లీ ధర్నా కార్యక్రమంలో వైసీపీ నాయకులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బుధవారం తలపెట్టిన నిరసన కార్యక్రమంలో కొనకనమిట్ల మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు. మార్కాపురం నియోజకవర్గ వైసీపి ఇన్చార్జ్ అన్నా వెంకటరాంబాబు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిరం చర్ల బాలమురళీకృష్ణ, కేకే మిట్ల ఎం పి పి మోరబో యిన మురళి కృష్ణ, మండల వైసీపీ కన్వీనర్ ఏం శంకర్ రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, నాయకులు నభి, జి. శ్రీనివాసులు, ప్రకాష్ రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఇ. సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టిల పేరుతో రెండు కోట్ల 70 లక్షలతో పరారైన దంపతులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో షేక్ పటాన్ జిలాని, షేక్ షహనా బేగం దంపతులు సోమవరపాడు, తూర్పు గంగవరం గ్రామ ప్రజలకు చీటీ పాటలు అధిక వడ్డీలు ఆశ చూపి సుమారుగా రెండు కోట్ల 70 లక్షల రూపాయలతో గ్రామం నుంచి వెళ్లిపోవడం జరిగిందని బాధితులు వాపోతున్నారు. పఠాన్ జిలాని ఇంటిదగ్గర బాధితులందరూ గుమ్మిగుడి ఏమి చేయాలో అర్థం కాక బాధితులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదల దగ్గర అధిక వడ్డీలు ఇస్తానని డబ్బులు తీసుకొని మోసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీస్ శాఖ వారు న్యాయం చేయవలసిందిగా బాధితులు కోరుతున్నారు.

## హెల్మెట్ ధరించండి - ప్రాణాలు రక్షించుకోండి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లూరు శివరాంపురం గ్రామాల మధ్య స్థానిక ఎస్సై కే.విజయ్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు రక్షించుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే కారు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని పలు జాగ్రత్తలు తీసుకుంటూనే అనుకోని సంఘటన జరిగినప్పుడు ప్రాణాలు రక్షించుకోవడానికి అవకాశం ఉంటుంది అని ఆయన వాహనదారులకు సూచించారు.

# వడగల్పు నా జీవితం... వెన్నెల నా కవిత్వం

- రాజు జీవించురాతి విగ్రహముల యందు
- సుకవి జీవించు ప్రజల నాలుకల యందు
- మహాకవి గుర్రం జాషువాకు బాపట్లలో ఘన నివాళులు






బాపట్ల, మేజర్‌న్యూస్: వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం అని చాటుకున్నారు. నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా తెలుగు సాహిత్య వనంలో అద్భుతమైన ప్రజా కవిగా పేరు పొందారు. గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా బాపట్లలో పలువురు ఆయనకు ఘన నివాళులర్పించారు. సాహిత్య రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అద్భుతమైన ఖండ కావ్యాల ద్వారా తెలుగునాట ప్రజాకవిగా చెరగని ముద్ర వేసుకున్నారు గుర్రం జాషువా. స్త్రీల పట్ల అభిమానం, అనురాగం గల జాషువా ముంతాజ్ మహల్ వంటిత కావ్యాలలో వారిపట్ల ఔన్నత్యాన్ని ఎంతో ఉన్నతంగా ప్రదర్శించారు. పిరదౌసి గబ్బిలం వంటి ఖండ కావ్యాలకు రచనలు చేసి వడగాల్పు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వం అని చాటుకున్నారు జాషువా. నాటి ఆస్థాన కవి చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి ఆయనకు స్వయంగా గండ పెండేరం తొడిగి సత్కరించటం ఓ అపురూపమైన ఘట్టంగా పేర్కొనవచ్చు. 1965లో క్రీస్తు చరిత్ర కావ్యం ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.1970లో పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. సుకవి జీవించు ప్రజల నల్కుల యందు ఆయన పలుకు అక్షరసత్యంగా జాషువా ప్రజాకవిగా నేటికీ జీవించే ఉన్నారు. ఆయన పుట్టింది వినుకొండలో అయినా, ఆయన సాహిత్య ప్రక్రియ చాలా వరకు బాపట్ల లోనే కొనసాగింది. బాపట్లలోని ఏబీఎం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా గుర్రం జాషువా పని చేశారు. బాపట్ల తో గుర్రం జాషువా కు ఉన్న అనుబంధానికి తీపి గుర్తుగా ప్రతి ఏటా జయంతి, వర్ధంతి వేడుకలను ఆయన అభిమానులు కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. గుర్రం జాషువా ఎక్కడైతే ఉపాధ్యాయుడుగా పని చేశారో అదే పాఠశాల ఎదురుగా నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసి గుర్రం జాషువా పై ఉన్న అపారమైన అభిమానాన్ని అభిమానులు చాటుకుంటున్నారు. ప్రస్తుతం రోడ్ల విస్తరణతో ఆ విగ్రహాన్ని తొలగించారు. ప్రజాకవిగా ప్రజల మన్ననలను అందు కున్న జాషువా కవుల కవిగా కవితా లోకానికి మార్గదర్శకులయ్యారు. ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా గుర్రం జాషువా నిలిచే ఉంటారని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. ప్రస్తుతం ఆయన విగ్రహం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నది ఆయన విగ్రహాన్ని పనిచేసిన స్కూల్ ప్రాంగణంలో పునర్నిర్మానం చేయాలని ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## రాష్ట్రానికి భారీ నిధులు కేటాయింపు ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వందే







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం కేంద్ర ప్రభుత్వం ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నందు రాష్ట్రానికి భారీనిధులు కేటాయింపు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఘనత అని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య,ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి మాలకొండయ్య, పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఒకప్రకటనలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజారాజధాని అమరావతికి 15వేల కోట్లరూపాయలు రాష్ట్రప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తామని రాష్ట్రంలో రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉమ్మడిప్రకాశం జిల్లాకు ప్రత్యేక ఆర్థికప్యాకేజితో అభివృద్ధి చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా రాష్ట్రానికి వరాలజల్లు కురిపించిన కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రకాశంజిల్లాకు ప్రత్యేకప్యాకేజి ప్రకటించినందున శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లక్ష్యంగా నియోజకవర్గ ప్రజలకు ప్రకటించిన అన్నిహామీలను నెరవేర్చడానికి ఉపయోగపడుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి కేంద్రబడ్జెట్ పెద్దపీట వేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు నాయకులు అన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన

- స్పందించిన జిల్లా పంచాయతీ అధికారులు
- మరుగుదొడ్లను త్వరలో ప్రారంభిస్తాం


సూర్య
ప్రారంభానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్స్

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం పంచాయతీ పరిధిలోని కందులాపురం సెంటర్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాలెంట్‌ను త్వరలో ప్రారంభిస్తామని జిల్లా పంచాయతీ అధికారులు తెలిపారు వివరాల్లోకి వెళితే బుధవారం సూర్య మినీ పేజీలో ప్రారంభానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్స్ ఇబ్బంది పడుతున్న ప్రజలు అన్న శీర్షికలో వచ్చిన ప్రత్యేక కథనానికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి కందుల పురం పంచాయతీ పరిధి లో నిర్మించి ప్రారంభించకుండా వదిలేసిన పబ్లిక్ టాయి లెట్స్‌ను పరిశీలించి త్వరలో ఉపయోగంలోకి తెస్తామని ఆయన బుధవారం తెలియజేశారు. కందులాపురం పం చాయతీలోని ప్రజలు సూర్య దినపత్రికను అభినందిం చారు. ప్రజల ప్రజల సమస్యలపై సంధించి జిల్లా ఉన్న త అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిశీలించేనందుకు కృషి చేసినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి డ్వాక్రా మహిళా అభివృద్ధి చెందడమే లక్ష్యం





కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి మహిళా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని డి పి ఎం యు. సుబ్బారావు అన్నారు. కర్లపాలెం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో మండల సమాఖ్య సమావేశము ఎస్.కే నసీమా అద్య క్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఏరియా కో ఆర్డినేటర్, డి.పి.ఎం ఉసురపాటి సుబ్బారావు ముఖ్య అతి థిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా సంఘాలు క్రమం తప్ప క సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. పొదుపులు అప్పు లు సకాలములో చెల్లించాలని తెలియజేశారు. ప్రభు త్వము మహిళా పక్షపాతముతో జీవనోపాదుల మెరుగుకు ప్రాదా న్యత కల్పిస్తున్నారని, ఈ క్రమంలో ప్రతిమహిళా ప్రభుత్వ ము సహకారముతో బ్యాంకు అనుసందానము ,స్త్రినిది , ఉన్నతి తోపాటు కేంద్రప్రభుత్వము ప్రత్యేకముగా ప్రవేశపె ట్టిన రుణాలలో భాగముగా లఘుపతి దీ దీ ననుసరించి వ్యక్తిగత రుణాలకు ప్రాదాన్యము కల్పిస్తుందని సిబిల్ స్కోర్ చెక్ చేసుకొని ఏదైనా హౌత్సాహిక ఉత్పత్తి,పారిశ్రామిక, సేవా,వ్యాపార కార్యక్రమాలు నిర్వహిం చుకోలన్నారు. ముద్రా, నారీశక్తి, పి.ఎం.ఈ.జీ.పి ,ఆహార ఉత్ప త్తుల కోసం పి.ఎం ఎఫ్.ఎమ్. ఈ ,5లక్షలు పైబడినవారు స్టాట్ ఆఫ్ ఇండియా లాంటి రుణాలు పొందటానికి అవకాశం కల్పించారని, ముద్రా రుణాలు 5 లక్షల నుండి 10 లక్షల పరిమితి పెంచటము జరిగినదని, ఇది మహిళల ఆర్థిక స్వావలం భనకు నిదర్శనమని వివరించారు .ఎ.పి.ఎం శీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారిణి చేయటమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏకైక ధ్యేయముగా పనిచెస్తున్నాయని, ప్రభుత్వ పదకాలు అందిపుచ్చుకొని ప్రభుత్వ కలను నిజం చేయాలని కోరారు.

# ది ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ది ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ నగరంలోని ఏ1 ఫంక్షన్ హాలులో నిర్వహించారు. జెమిని శ్రీనివాసరావు, మట్టా సత్యం, ఉదయ్ హరిబాబు, నూతన కార్యవర్గ ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి చంద్ర, సెక్రటరీ దొడ్డా చంద్రశేఖర్, ట్రెజరర్ షేక్ రసూల్, జాయింట్ సెక్రటరీ చెన్నుపాటి భాస్కరరావు, గోపిశెట్టి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దగ్గుపాటి వెంకట్రావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అసోసియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. వెల్ఫేర్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యులందరి అందుబా టులో ఉంటూ అసోసియేషన్‌ను అందరికి ఆదర్శంగా ముందుకు నడుపుతామని తెలియజేశారు. పద్మ స్టుడియో మహేశ్వరరావు, స్టార్ స్టుడియో రామచంద్ర రావు, రేఖా స్టుడియో లక్ష్మయ్య, గోపికృష్ణ స్టుడియో గోపి, సిరి వీడియో రమేష్, వందన సమర్పణ శర్వాణి సురేష్, (పాత కమిటి సెక్రటరి)లను ఘనంగా సన్మానిం చారు. జెమిని శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది ఒక ఫోటో గ్రాఫర్స్ కుటుంబం ప్రతి సమస్యను అందరం కలిసి పరిష్కరించుకోవాలి. నూతన కార్యవర్గ ఎన్నికకు సహకారించిన సబ్యులకు ఎ1ఫంక్షన్ హాల్‌ను కార్యక్ర మాని ఇచ్చిన పవన్, వారి పార్టనర్స్‌కు పాత్రికే యమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కఠారి లక్ష్మణరావు, సారిక శ్రీను, నిమ్మగడ్డ రమేష్, బంగారు, మన వెంకటేష్ ప్రదీప్, మరియు ఒంగోలు నగరములోని ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కలర్ ల్యాబ్స్, మిక్సింగ్ సెంటర్స్, ఫోటో గూడ్స్, ఫ్రేమ్ వర్క్స్ ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాజీ నాయకులు చిట్టిబాబు మృతి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: సంతనూతల పాడుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు ప్రస్తుత మెండా చిట్టిబాబు (62)మంగళవారం ఒంగోలులోని వీవీపీ రోడ్డు రాజీవ్ నగర్ ఎక్స్ టెన్షన్‌లోని వారి స్వగృహంలో మరణించారు. ఆయనకు భార్య హేమలత (టీచర్), ఇద్దరు కుమార్తెలు కలరు. ఆయన మరణవార్త తెలుసుకొని పలువురు ఆయన మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దారా జంక్షన్ రావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, కొండపి మాజీ ఎంపీపీ పూండ్ల కోటయ్య, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకా రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, రంగస్థల నటుడు ఆర్థర్ బాబు, బీఎస్పీ జిల్లా నాయకులు ఎడ్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని వినతి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో ఎంపీడీవో కార్యాల యంలో గత ప్రభుత్వం అభివృద్ధి ము సుగులో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని ఎండిఓ లలిత కు సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బడుగు మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో సిసి రోడ్లు గ్రావెల్ రోడ్లు వేయకుండానే బిల్లులు చేసుకుని అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత అంజయ్య మృతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక వడ్డెరపాలెంలో టిడిపి నాయకులు తన్నీరు అంజయ్య (65) అనారోగ్యం తో మృతి చెందారు. బుధవారం అంజయ్య మృతదేహాన్ని మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పి.ఇంద్రబాబు, కుంచాల ఆంజ నేయులు, కే.కోటేశ్వరరావు, అంకమరాజు, మద్దిరాల శీను, సుబ్బారావు, తదితరులు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 30న గెస్ట్ అధ్యాపకుల పోస్టులకు ఇంటర్వ్యూలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఒంగోలులో యూజీ సబ్జెక్టులకు సంబంధించిన కామర్స్, హింది సబ్జెక్టులకు గెస్ట్ అధ్యాపకుల కు పోస్టులకు ఆహ్వానం సబ్జెక్టులు సంబంధించిన వారు ఈ నెల 30న ఇంటర్వ్యూలు హాజరు కావలెను అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి అని ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని పోస్ట్ గ్రాడ్యుయేట్ సబ్జెక్టుల కనీసం 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. నెట్/స్లెట్, పిహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యత. అధ్యాపకులు నేరుగా ఇంటర్వ్యూకి తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌తో ఉదయం పది గంటలకు కళాశాలలో జరిగే డెమో ఇంటర్వ్యూకి హాజరుకావాలని ఆమె కోరారు.

# కౌలు రైతులను గుర్తించండి




దొనకొండ, మేజర్‌న్యూస్: గ్రామాల్లో కౌలుకు భూమి సాగు చేస్తున్న రైతులను గుర్తించి వారందరికీ సిసిఆర్సి కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలోని పోలేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ అధ్యక్షతన సిసిఆర్సి కార్డుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ పాల్గొన్ని మాట్లాడుతు గ్రామాల్లో కౌలుకు భూమి సాగు చేస్తున్న రైతులకు సీసీఆర్సీ కార్డులపై అవగాహన కల్పించి వారందరికీ కార్డులు అందించాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. సిసి ఆర్సి కార్డు కోసం భూ యజమాని ఆధార్ కార్డు, పొలం 1బి, రైతు ఆధార్ నకలు పత్రాలు తీస్కొని సంబంధిత సచివాలయంలోని గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించాలని కోరారు. భూయజమాని హక్కులకు భంగం కలుగకుండా ప్రభుత్వం కౌలు దారు హక్కు చట్టం 2019 చేసిందని, కౌలుకు తీసుకున్న రైతుకి ఆ సంవత్సరం పంట మీద మాత్రమే హక్కు కలిగి ఉంటాదని తెలిపారు. పొలము మీద ఎలాంటి హక్కు ఉండదని, అమ్ముకోవడానికి కుదరదని తెలియజేశారు. ఈ కౌలుదారు కార్డు తీసుకోవడం వలన కౌలుదారులకు పంట నమోదు చేయించుకునేందుకు, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ పొందేందుకు, పండిన పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేం దుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. దరఖాస్తు చేసిన మూడు దినాలలో కార్డు మంజూరు చేయబ డుతుందని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా పంట సాగుకు అందించే రైతు భరోసా నిధులు కూడా పొలం లేని కౌలు దారులకు కార్డు ద్వారా అం దజేస్తాం`ని తెలిపారు. కావున మండలంలోని కౌలు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మం డల వ్యవసాయ అధికారి లక్ష్మీ నారాయణ గాలయ్య, పంచాయత్ సెక్రటరీ, రామాంజనేయ రెడ్డి, వీరాం జనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలోని అయినముక్కులలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ పనులను బుధవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు, స్థానిక నాయకులతో కలిసి అక్కడికి చేరుకొని అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హాస్పిటల్ నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతూ వచ్చాయని, కాంట్రాక్టర్లకు బిల్లులు పడక పనుల వేగవంతంలో జాప్యం జరిగిందని, అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినందున కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ ఈ హాస్పిటల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరలో పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. ఇటీవల హాస్పిటల్ నిర్మాణం గురించి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు నేడు హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించినట్టు వారు వెల్లడించారు. కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: ఈవోఆర్‌డి అంజలిదేవి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధులు దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుంచి గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈఓఆర్డి జి.అంజలీదేవి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామం సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అయితే ఈ సందర్భంగా ఈ గ్రామ సభలో గ్రామాల్లో ఉన్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే విష జ్వరాలు చూసి అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. తాగునీరు పరిశుభ్రంగా ఉండాలని కాచ్చి తాగిన నీటిని తాగితే ఎటువంటి రోగాలు శోకవని ఆమె తెలిపారు. అయితే ఇప్పటినుంచి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో జ్వరాలు సోకి ఉంటే వారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించాలని తెలిపారు. శుభ్రత పరిశుభ్రత తప్పక పాటించాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అయితే ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ఆరవ వాటర్ పాయింట్ వాటర్‌ని పరిశీలించడం జరిగిందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు. పంచాయతీ నిధుల నుంచి చేసే ప్రతి పనిని బిల్లులు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు ఎనర్జీఎస్ ఏపీవో నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధి హామీ పనులపై కొత్త పనులు గుర్తించడం జరుగుతుందని పని కావాల్సిన ఉపాధి కూలీలు జాబ్ కార్డు తప్పనిసరిగా ఉండాలని ఏపీవో తెలిపారు. అయితే ఎనర్జీఎస్ కింద మొక్కల పంపిణీ వాటిని వినియోగించుకోవాలన్నారు. వేసిన ప్రతి మొక్కను బతికించాలన్నారు. ఇప్పటికే ఈ గ్రామంలో సచివాల పరిధిలో మొక్కలు ఇవ్వడం జరిగిందని ఏపీవో మరోసారి గుర్తు చేశారు. వర్మీ కంపోస్ట్ వల్ల ఉపయోగాలు గురించి వివరించారు. అదేవిధంగా నీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యవసాయ శాఖలో ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీలను గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య గ్రామ టిడిపి నాయకులు ఎన్.సోమయ్య పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు 15 వేలు కోట్లు హర్షణీయమం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లు ప్రకటించడం హర్షనీయమని మాజీ జడ్పీటీసీ గంపల కన్నయ్య అన్నారు.కర్లపాలెం మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష స్వగృహంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వెనుకబడుగులో ఉన్న ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు వచ్చే 5 సంవత్సరాలలో కేంద్రం పూర్తిగా సహకరిస్తామని చెప్పడం ఆంధ్ర ప్రజలకు సంతోషకరమన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు.గత 10 సవత్సరాల నుంచి నియోజకవర్గం లోని ప్రజలకు నెనున్నానని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. నరేంద్ర వర్మ గారి ఆధ్వర్యంలో బాపట్ల అభివృద్ధి చెందడం కాయమన్నారు.మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.ముస్లింలకు దుల్హన్ ,డ్వాక్రా మహిళలకు జీరో వడ్డీ ,రంజాన్ తోఫా ,ఇమామ్ ,మౌజాన్ లకు గౌరవ వేతనం ఇవ్వడం ఆ ఘనత చంద్రబాబు నాయుడు కె దక్కుతుందన్నారు.20 సంవత్సరాల తరువాత కూటమి ప్రభుత్వంలో తొలిగా బాపట్ల ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించిన ఘనత నరేంద్ర వర్మకే సాధ్యమైనదన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బెజ్జం వెంకటేశ్వర్లు ,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన బాబుకు ఆర్థిక సాయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇటీవల వెలిగండ్ల పట్టణ స్వీపర్ కొడవకంటి బాబు యాక్సిడెంట్ కావడంతో అతనికి ఆర్థిక సాయంగా బుధవారం స్థానిక టీచర్ గొలిగే లక్ష్మీనారాయణ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి పండగలకి శుభకార్యాలకు పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్న గొరిగే లక్ష్మీనారాయణ ఆయన కొనియాడారు. ఇంత ఆదర్శంగా ఉన్న ఉపాధ్యాయుడు గ్రామంలో జన్మించడం వెలిగండ్ల, ప్రజలకు అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల పిఏసి మాజీ డైరెక్టర్ తాతపూడి నాని, టి.పెద్ద సురేషు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో వెంకట రమణయ్య జయంతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: గ్రంథాలయ ఉద్యమనేత, గ్రంథాలయ పితామహుడుగా కీర్తి ప్రతిష్ఠలు అందుకున్న స్వర్గీయ అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకులు డి.ధనమ్మ మాట్లాడుతూ గ్రంథాల యోద్యమకారులు, ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకులు గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను నిర్వహించిన ఈయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేషకృషి సల్పి గ్రంథాలయ పితామహులుగా పేరు గాంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంటు టి.కోటేశ్వరరావు, పంచాయితీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

పొదిలి మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి.పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు అంటూ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు.వాహనదారులకి ప్రజలకి ఇబ్బందులు కలిగించకుండా ఆటోలు నడపాలని డ్రైవర్లకు సూచించారు.ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పరిమితికి నుంచి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. నియమా నిబంధనకు విరుద్ధంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్ లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై జి కోటయ్య మరియు పోలీస్ సిబ్బంది.

## పిల్లలను ఖచ్చితంగా పాఠశాలకు పంపాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు విధిగా పంపించాలని సమగ్ర శిక్ష అభియాన్ అకడమీక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.రమేష్ అన్నారు. ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునాది అభ్యసన సంఖ్యాశాస్త్రంపై తల్లిదండ్రులకు నిర్వహించిన శిక్షణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసి అండ్ హ్యూమరసి కార్యక్రమంలో భాగంగా ఈతముక్కలలోని మండల పరిషత్ హెచ్డబ్ల్యూ పాఠశాలలో పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం మీద తల్లిదండ్రులు విద్యార్థులతో జరిగిన ఇంట్రాక్ట్ కార్యక్రమంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరు వారి పిల్లలను ఖచ్చితంగా పాఠశాలకు పంపించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈతముక్కల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య, మండల విద్యాశాఖ అధికారి 2, పద్మావతి పాల్గొన్నారు.



## కోడి పందాలపై ఎస్సై శివ బసవరాజు దాడి

మరిపూడి, మేజర్ న్యూస్ : మండలంలోని జువ్విగుంట గ్రామ పొలాల్లో బుధవారం కోడిపందాలపై ఎస్సై శివ బసవరాజు దాడులు.11 మందిని అరెస్ట్ చేసి వీరి వద్దనుండి 14,750 నగదు రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్సై శివ బసవరాజు.ఈ కోడిపందాల దాడులలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలిలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్ ను మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తహసిల్దార్ మహమ్మద్ జియా లు తనిఖీ చేసారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల హాస్టల్ సిబ్బందిని అప్రమత్తం గా ఉండాలని,విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గది శుభ్రంగా ఉండాలని విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలంటూ హాస్టల్ సిబ్బందికి పలు సూచనల మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తాసిల్దార్ మహమ్మద్ జియాలు చేశారు.హాస్టల్స్ లో గదులు శుభ్రంగా ఉండాలంటూ విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యాలు గురికాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతిరావుకు తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల ఏ సమస్య వచ్చినా మేమున్నామంటున్నా తాసిల్దార్ మహమ్మద్ జియా మరియు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులు భూములను పరిశీలించిన ఆర్డీఓ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పసుపుగల్లు గ్రామంలో సర్వే నంబర్ 318లో నలుగురు మాజీ సైనికులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను ఒంగోలు ఆర్డీవో కెవి సుబ్బారెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆ భూముల విషయంపై తహసిల్దార్ ఇతర అధికారులతో చర్చించారు. మాజీ సైనికులు కుమిత వెంకట సుబ్బారెడ్డి, కంటా రాజేష్, భాస్కర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డిలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు చొప్పున సర్వే నంబర్ 318 లో భూములు కేటాయించింది. మాజీ సైనికులకు కేటాయించిన భూములను కొందరు రైతులు సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూములను మాకు స్వాధీనం చేయాలని మాజీ సైనికులు కందుకూరు ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు. మాజీ సైనికులు ఇచ్చిన వినతి పత్రం మేరకు కందుకూరు ఆర్డీవో కెవి సుబ్బారెడ్డి బుధవారం ఆ భూములను పరిశీలించారు. ఆ భూములు సాగులో ఉన్నట్లు గుర్తించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆ భూముల



విషయంపై అధికారులతో చర్చించి భూములను సాగు చూసుకుంటున్న రైతులకు 6, 7 నోటీసులు జారీ చేసి భూములను ఖాళీ చేపించి మాజీ సైనికులకు అప్పగించాలని తహసిల్దార్ జె. మధుబాబు, డిటి జి.పుల్లారెడ్డి, ఆర్ఐ కెవి ప్రసాద్, వీఆర్వో సుశీలరాణిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసి రాము, ఆర్ఎస్ డిటిఏ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ పి.శేషగిరిరావు, సర్వేయర్ ఎల్.విష్ణువర్ధన్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఇమాంసా, నరేష్



పొదిలి మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై మాజీ ఎంపీటీసీ డాక్టర్ ఇమాంసా, తెలుగు యువత అధ్యక్షుడు పోపూరి నరేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ కేటా యింపు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి మరియు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సైబర్ నేరాలపై అవగాహన

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎదురాళ్ళపాడు గ్రామంలో బుధవారం మండల ఎస్సై మాధవరావు సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కలిగించారు.సైబర్ నేరాలు ఎన్నో నష్టాలు చేకూరుస్తాయని వివరించారు. హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనం నడపాలని సూచించారు. ప్రజలను నేరాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియ జేశారు.కావున ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు మంజూరైన రైతులకు పండ్ల తోటలో పెంపకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ కోర్స్ డైరెక్టర్ రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలో అంతర్గత పంటలు వేసుకోవచ్చని అన్నారు. సకాలంలో పంటలు వేసుకొని వాటికి ఎలాంటి తెగుళ్లు సోకకుండా ముందుతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ రాజేష్, ఎంపీడీవో బి చంద్రశేఖర రావు, ఏపీవో చిన్న కొండయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పెద్దయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## పోస్టాఫీస్ పొదుపు పథకాలు సద్విని చేసుకోవాలి

పొదిలి,మేజర్ న్యూస్ : తపాలశాఖ ఆధ్వర్యంలో నడిచే పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం పొదిలి హెడ్ పోస్టాఫీస్ లో డాఖ్ చౌపాల్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా పథకాలు, డిజిటల్ ఖాతాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గిద్దలూరు కంభం పోస్టల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు ఎస్కే మహమ్మద్ అలీ, సిబ్బంది, గ్రామీణ ఉద్యోగులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన స్వర్ణ గీత



పొదిలి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై మాజీ ఏపీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ మరియు మాజీ సర్పంచ్ స్వర్ణ గీత హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి మరియు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కంభం పంచాయతీలో అధికారులు ఉన్నారా...? లేరా...?



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పంచాయతీకి సంబంధించిన అధికారులు ఉన్నారా లేరా అని గుసగుసలాడుతున్న ప్రజలు వర్షాకాలంలో పంచాయతీ అధికారులు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని దోమలను నివారించే పలు చర్యలు తీసుకోవడంలో విఫలమ య్యారని ప్రజలు అనుకుంటున్నారు. అలాగే పంచాయతీలోని పలు వీధుల్లో అతి ఎక్కువగా కుక్కలు ఎక్కువయ్యాయి. చిన్నపిల్లలను పెద్దవారిని అని తేడా లేకుండా కుక్కలు దాడులు చేస్తున్న వాటి గురించి పట్టించుకునే నాధుడే కరువ య్యాడని ప్రజలు అనుకుంటున్నారు. రాత్రి వేళల్లో ఊర్లకు వెళ్లి తిరిగి వచ్చేసానయంలో గ్రామ సింహాల దాడులకు రాత్రి వేళల్లో ఎంతో ఎంతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై కనికరం లేని పంచాయతీ అధికారులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై చర్యలు తీసుకుని గ్రామ సింహాల భారీ నుండి పెరిగిన దోమల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# విజయవాడ సిటీ కేబుల్ మాఫియా డాన్ కృష్ణమోహన్‌ను అరెస్టు చేయాలి

- మాకు రావల్సిన బకాయిలు ఇప్పించండి
- మీడియాతో మై కేబుల్ ఎండి కొండూరి విశ్వసేన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడ సిటీ కేబుల్ మాఫియా డాన్ కృష్ణమోహన్ ఆటలు ఒంగోలులో సాగవని మై కేబుల్ ఎండి కొండూరి విశ్వసేన్ హెచ్చరించారు. బుధవారం ఒంగోలులో బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన కృష్ణమోహన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులో గత 20 సంవత్సరాల నుంచి కేబుల్ రంగంలో విశిష్టత అనుభవం కలిగి ప్రశాంత వాతావరణంలో ఒంగోలు ప్రజలకు కేబుల్ టీవీ ప్రసారాలు అందిస్తూ ప్రజామన్నలు పొందడం వారికి వినోదాన్ని పంచడం ప్రసారాలకు అంతరాయము కలగకుండా నిరంతరం కేబుల్ ప్రసారాలు అందిస్తున్న ఏకైక సంస్థ మై కేబుల్ అని తెలిపారు. అలాంటి సంస్థపై విజయవాడ సిటీ కేబుల్ ఎండి కృష్ణమోహన్ ఒక కుట్ర చేసి గొడ్డలి పెట్టుల అరాచకాలు ఒంగోలులో ప్రారంభించాలని చూస్తే సమర్థవంతంగా మైకేబుల్ ఎండి విశ్వసేన్ ఎదుర్కోవడం జరిగిందన్నారు. గత ఆరు నెలల నుంచి విజయవాడ సిటీ కేబుల్ ఎండి కృష్ణమోహన్ అందిస్తున్న ప్రసారాలు మై కేబుల్‌లో ఒంగోలు ప్రజలకు అందిస్తూ ఉన్నారు. హఠాత్తుగా మై కేబుల్ ఎండికి రావాల్సిన బకాయి ఇవ్వకుండా ఈ రోజున విజయవాడ సిటీ కేబుల్ ఎండి మనుషులు మై కేబుల్ వైర్లను కట్ చేసి ప్రసారాలను నిలుపుదల చేశారన్నారు. వాటిని దారి మళ్లించి వేరే రూపంలో ప్రసారాలు చేసే కుట్ర కృష్ణమోహన్ చేశారు. ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒంగోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ప్రశాంతంగా ఉన్న ఒంగోలు ప్రజలను కేబుల్ వ్యాపారస్తులను సమస్యల సుడిగుండంలోకి నెట్టేలా కృష్ణమోహన్ కుట్ర చేశారు. కృష్ణమోహన్ అలియాస్ విజయవాడ సిటీ కేబుల్ మాఫియా డాన్‌ను వెంటనే అరెస్టు చేసి మై కేబుల్ ఎండికి రావాల్సిన బకాయిని ఇప్పించేలా ఒంగోలు పోలీస్ వారు చర్య తీసుకోవాలని మైకేబుల్ ఎండి కొండూరి విశ్వసేన్ విజ్ఞప్తి చేశారు.

# ఒంగోలు డైరీని కాపాడాలి

- నేడు మల్లయ్య లింగం భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం
- జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు డైరీని అమూల్ కబంధహస్తాల నుండి డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో నిర్వహించే నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాల బాటలో నడిచే ఒంగోలు డైరీ ని సహకార చట్టం నుండి కంపెనీ యాక్ట్ లోకి తీసుకుపోయిన నాడే ఒంగోలు డైరీ నష్టాల బాట పట్టింది అన్నారు. ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం పాల రైతులను, పాల డైరీ సహకార సంఘాలను,డైరీ సిబ్బందిని ఇటువంటి సంప్రదింపులు జరపకుండా దీనిని అమలుకు అప్పనంగా అప్పగించిందన్నారు. అప్పటివరకు వేల లీటర్లలో వస్తున్న పాలు ఒక్కసారిగా వందల లీటర్లలోకి తగ్గిపోయాయి అన్నారు. దీంతో డైలీ పూర్తిగా నష్టాల బాటలో నడిచింది అన్నారు. దీంతో పాల రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. ప్రైవేటు డైరీలను ఆశ్రయించి తప్పని స్థితిలో పాలు పోసారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డైరీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి, ప్రభుత్వం ఆధీనంలోనే డైరీని నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# క్యాన్సర్ నుంచి చర్మ సంరక్షణ వరకు టమాటాతో ఆరోగ్య ప్రయోజనాలు..!

ప్రపంచవ్యాప్తంగా కిచెన్‌లో లేదా వంటశాలల్లో ప్రధానమైన పాత్ర పోషిస్తుంది టమాటా. ఇది పోషకాహారానికి పవర్‌హౌస్ లాంటిది.సలాడ్‌లు, జ్యూస్‌లు, కూరలు మరియు సూప్‌ల వంటి వివిధ వంటకాలకు కేంద్రంగా ఉన్న టమాటాలకు అతిపెద్ద ఉత్పత్తిదారుగా భారతదేశం ఉద్భవించింది. టమాటాలో ఉన్న గొప్ప పోషకాహారాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.టమాటాలో విటమిన్లు A, K, B1, B3, B5, B6, B7, C,ate, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, క్రోమియం, కోలిన్, జింక్ మరియు ఫాస్పరస్‌తో సహా అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలతో నిండి ఉన్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (చీ×చీ) ప్రకారం, 100 గ్రాముల పండిన టమోటాలు తీసుకుంటే అందులోని విలువైన పోషకాలు ఆరోగ్యంగా ఉంచడంలో దోహదపడుతాయి.

| పోషకాహారం | మొత్తం |
|---|---|
| శక్తి | 19 కిలో కేలరీలు |
| కార్బోహైడ్రేట్లు | 2.7 గ్రా |
| మొత్తం కొవ్వు | 0.5 గ్రా |
| | 204 మి.గ్రా |
| విటమిన్ సి | 28 మి.గ్రా |
| ఫోలిక్ ఆమ్లం | 20 మి.గ్రా |
| బీటా కారోటీన్ | 905 మి.గ్రా |
| విటమిన్ ఎ | 151 మి.గ్రా |

ముంబయికి చెందిన పోషకాహార నిపుణులు రమా దేశ్‌పాండే టమాటాల క్యాన్సర్‌కు నివారణల పనిచేయడంతోపాటుచర్మ ఆరోగ్యం మరియు గుండె రక్షణకు చాలా మేలు చేకూరుస్తుందని వెల్లడించారు టమాటాల లోని ఒక ముఖ్యమైన సమ్మేళనం, లైకోపీన్, కొన్ని క్యాన్సర్లు మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. టమాటాలను ఉడికించినప్పుడు దాని ప్రభావం పెరుగుతుంది, క్యాన్సర్ నిరోధక లక్షణాలను పెంచుతుంది. టమాటాలు



చర్మ ఆరోగ్యం, మధుమేహం నిర్వహణ మరియు బరువు తగ్గడంలో సహాయపడటంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఐరన్ మరియు పొటాషియంతో పాటు విటమిన్లు సి మరియు ఎ లు మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఉదాహరణకు, టమాటా జ్యూస్‌ని అప్లై చేయడం వల్ల వడదెబ్బ నుండి ఉపశమనం పొందవచ్చు మరియు దీని వినియోగం చర్మ ప్రకాశానికి ఉపయోగపడుతుంది. ఇంకా, టమాటాలు టైప్-2 డయాబెటిస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించగలవని, కౌమారిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్ వంటి సమ్మేళనాల ద్వారా ధూమ పానం యొక్క హానికరమైన ప్రభావాల నుండి రక్షించగలవని అధ్యయనాలు సూచిస్తున్నాయి. తక్కువ కేలరీలు మరియు అధిక ఫైబర్ కంటెంట్ కోసం చూస్తున్నవారికి టమాటా ఒక్క చక్కటి పరిష్కారం అని చెప్పొచ్చు. అధిక బరువు ఉన్న వారికి టమాటా ఒక చక్కటి మెడిసిన్‌లో పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. టమాటాలు పలు రకాల వంటల్లో ఉపయోగకరంగా ఉండటమే కాదు పోషకాహార వరం కూడా అని చెప్పొచ్చు. వాటిని ఆహా రంలో చేర్చడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరడంతో పాటు సమతుల్య భోజనంలో భాగంగా తప్పనిసరిగా టమాటా తీసుకోవాలని న్యూట్రిషియన్లు చెబుతున్నారు.

# దగ్గుబాటి పురంధేశ్వరి కృషితోనే బడ్జెట్‌లో ఏపికి, జిల్లాకు ప్రత్యేక నిధులు

### బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ శెగ్గెం శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ప్రత్యేక కృషితోనే కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని ఆ పార్టీ ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ శెగ్గెం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పత్రికా ప్రకటన ద్వారా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఎన్నడూలేని విధంగా అమరావతి నిర్మాణానికి రూ 15 వేల కోట్లు కేటాయింపులు చేయడం హర్షణీయం అన్నారు. అదే విధంగా వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను ప్రకటన చేయడం జిల్లాలోని అన్నీ వర్గాల ప్రజల నుండి సంతోషం వ్యక్తం అవుతోందన్నారు. ప్రత్యేక నిధులతో ప్రకాశం జిల్లా త్వరలో ప్రకాశించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ప్రత్యేక చొరవతోనే కేంద్ర బడ్జెట్‌లో ఏపికి సమన్యాయం జరిగిందని, ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల బాబితాలోకి చేర్చడం జరిగిందని శెగ్గెం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

# మీ చిన్నారులు స్మార్ట్ ఫోన్‌తోనే ఉంటున్నారా.. అయితే డేంజర్ జోన్‌లోనే ఉన్నట్టే..



మన మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేసిందో మనందరికీ తెలుసు.. పిల్లలు లేదా పెద్దలు అందరూ ఇదే సమస్యతో బాధపడుతున్నారు. మీకు ఆటిజం గురించి తెలిసి ఉండవచ్చు. కానీ ఇప్పుడు పిల్లలు కూడా వర్చువల్ ఆటిజం..కోవిడ్ వ్యాప్తి పిల్లల్లో కొత్త సమస్యను తీసుకొచ్చింది. చదువు, ఆటలు ఇప్పుడు అన్ని వాటితోనే సాగుతున్నాయి. బయట తిరిగే పరిస్థితి లేక పోవడంతో.. ఇది వ్యసనంలా మారిపోయింది. అయితే పిల్లల వైద్యులు మాత్రం మరోలా అంటున్నారు. అది వ్యసనం అనేకంటే మానసిక అనారోగ్యం అంటున్నారు. మన మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేసిందో మనందరికీ తెలుసు.. పిల్లలు లేదా పెద్దలు అందరూ ఇదే సమస్యతో బాధపడుతున్నారు. మీకు ఆటిజం గురించి తెలిసి ఉండవచ్చు. కానీ ఇప్పుడు పిల్లలు కూడా వర్చువల్ ఆటిజం సమస్యను చూస్తున్నారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ, నరాల వాపుతో కూడిన నాడీ సంబంధిత అభివృద్ధి రుగ్మత. మనం సామాజికంగా ఒంటరిగా ఉన్నప్పుడు లేదా ఎవరితోనైనా కమ్యూనికేట్ చేయడంలో ఇబ్బంది ఉన్నప్పుడు ఇది తరచుగా జరుగుతుంది. మీ ప్రవర్తనలో చాలా అడ్డంకులు ఉన్నప్పుడు ఇది తరచుగా కనిపిస్తుంది. ఈ రుగ్మత వంశపారం పర్యంగా 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో సర్వసాధారణం. ఇటీవల విడుదల చేసిన కొత్త వేరియంట్‌లో కూడా ఇలాంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. దీనిని వర్చువల్ ఆటిజం అని కూడా పిలుస్తారు. వర్చువల్ ఆటిజం ప్రధానంగా 4 , 5 సంవత్సరాల మధ్య పిల్లలలో కనిపిస్తుంది. ఇది తరచుగా మొబైల్ ఫోన్‌లు, %ూజ%లు లేదా కంప్యూటర్‌ల వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకు బానిస కావడం వల్ల వస్తుంది. స్మార్ట్‌ఫోన్‌ల మితిమీరిన వినియోగం, ల్యాప్‌టాప్‌లు, టీవీలలో చిత్రాలను ఎక్కువగా చూడటం వంటి సమస్యలు సమాజంలోని ఇతరులతో మాట్లాడటం, కమ్యూనికేట్ చేయడం పిల్లలకు కష్టతరం చేస్తాయి. మొబైల్ ఫోన్లు, టీవీలలో కార్టూన్లు, పిల్లల కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలను చూడటం పిల్లల జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తుంది. అంతేకాదు, టీవీలో చూసిన వాటిని పునరావృతం చేసే పిల్లలు దాని అర్థం ఏమిటో తెలియక వారి మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తారు. అందువల్ల, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్లే గ్రౌండ్‌లో ఆడుకోవడం, యోగా, వ్యాయామం (శారీరక శ్రమ)లో పాల్గొనమని.. రోజుకు కనీసం 45 నిమిషాలు మొబైల్ ఉపయోగించమని చెప్పండి. ముఖ్యంగా కోవిడ్ వ్యాప్తి సమయంలో మొబైల్ స్క్రీన్ వ్యసనం చాలా సాధారణమైంది. దానిని నియంత్రించాల్సిన అవసరం ఉంది. ఆటిజం నయం కాదు కానీ తల్లిదండ్రులు వర్చువల్ ఆటిజంను సకాలంలో అభివృద్ధి చేయకుండా నిరోధించగలరు. కానీ దాని కోసం వారు సమయానికి జోక్యం చేసుకోవాలి. వారు తమ పిల్లలను సామాజికంగా నిమగ్నం చేయాలి. సామాజిక కార్యక్రమాలలో వారిని భాగస్వామ్యం చేయాలి. ఇది కాకుండా బయట ఆడుకోవడానికి అనుమతించాలి. పిల్లలలో లక్షణాలను కనుగొనడానికి తల్లిదండ్రులు పిల్లల ప్రతి కార్యాచరణపై శ్రద్ధ వహించాలి, ముఖ్యంగా పిల్లలు మొబైల్ ఫోన్ కంప్యూటర్ లేదా %ూజ%లో గేమ్స్ ఆడుతున్నప్పుడు.. సినిమాలు చూస్తున్నప్పుడు. ఈ లక్షణాలను విస్మరించినట్లయితే తర్వాత మీ బిడ్డ ఈ ఆలోచనతో ఎదుగుతుంది. శిశు వు చిన్నది.. వారి లక్షణాలు కనిపించడం ప్రారంభించినందున మీకు ఎక్కువ సమయం ఉంది. మీరు మీ బిడ్డను ముందుగానే ఆపవచ్చు.. ఇది వారి మానసిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది.